గవర్నమెంట్ జాబ్ మీ స్వప్నం అయితే అదే మా లక్ష్యం

# హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

**Name :** **Admission Number**

గమనిక: ఈ పేపర్స్‌ను మీ ఫ్రెండ్స్‌కి ఇవ్వడం, జిరాక్స్ సెంటర్‌లలో జిరాక్స్ తీయించడం, వేరే ఇనిస్టిట్యూట్స్ వారికి ఇవ్వడం ద్వారా మీకు మీరే కాంపిటేషన్ పెంచుకున్నవారు అవుతారు. కావున ఈ పేపర్స్ ను నిజమైన కాంపిటీటీవ్ స్టూడెంట్ ఇతరులకు ఇవ్వడు.

**Arithmetic** **S.I/Constable /Bank Exams andall other Competitive Exmams Topic : క్షేత్రమితి**

ఈ అధ్యాయంలోని ముఖ్యమైన అంశాలు.

1)రేఖాగణితం అనే భావన-పరియచయం. 2)రేఖలు -రకాలు,3)కోణాలు-రకాలు. 4) త్రిభుజాలు -రకాలు-సమానత్వ నియమాలు, వైశాల్యాలు, 5) మిళితబిందువు మిళితరేఖలు, త్రిభుజ గురుత్వ కేంద్రం, లంబకేంద్రం, పరికేంద్రం, అంతరకేంద్రం, బాహ్యకేంద్రం, 6) చతుర్భుజాలు- రకాలు, చుట్టుకొలతలు, వైశాల్యాలు, 7) బహుభుజాలు 8) వృత్తము-అర్ధవృత్తము, వృత్తాకార బాటలు, వైశాల్యాలు 9) సౌష్ఠవం, 10) గది నాలుగు గోడల వైశాల్యం, 11) దీర్ఘఘనము, 12) ఘనము, 13) స్థూపము, 14)శంకు వు 15) గోళము, అర్థ గోళము, 16)ద్విపరిమాణ (2D), త్రిపరిమాణ (3D) పటాల మధ్య అవగాహన.

## రేఖాగణితం అనే భావన - పరిచయం

- రేఖాగణితం భూమిని కొలిచేందుకు ఉపయోగపడుతుంది
- నేడు చిత్రకళ, భవన నిర్మాణం, ఇంజనీరింగ్, డిజైనింగ్ రంగాలలో ఉపయోగపడుతుంది.
- క్రీ.పూ. 3000 నుండి క్రీ.పూ. 2000 ల మధ్యకాలంలో బాబిలోనియన్లు రేఖాగణితాన్ని ఉపయోగించినట్లు తెలుస్తుంది.
- బాబిలోనియన్లు దీర్ఘచతురస్ర, చతురస్ర వైశాల్యాలను మరియు చుట్టు కొలతలను కనుగొనుటకు సూత్రాలు కనుక్కున్నారు.
- నైలునది పొంగిపర్లడం వలన వరద ముంపుకి గురైన పొలాల హద్దులను గుర్తించేందుకు వాటి వైశాల్యాలను గణించేందుకు ఈజిప్టు ప్రజలకు రేఖాగణితం ఎంతో ఉపయోగపడింది.
- క్రీ.పూ. 300లో గ్రీకు దేశానికి చెందిన యూక్లీడుతోనే రేఖాగణితం శాస్త్రీయ రూపం పొందింది.
- పురాతన వేద కాలంనుండి మనదేశంలో రేఖాగణితానికి ఒక విశిష్ఠత ఉంది.
- ప్రారంభంలో యజ్ఞయాగాదులకి కావలసిన ఒక సాంకేతిక కళగా నేర్చుకోబడింది.
- తర్వాత కాలంలో ఖగోళశాస్త్రంతో కలిపి రేఖాగణితం అభివృద్ధి చేయబడింది.
- వేదాంగాలలో ఒక భాగం 'కల్పం'.
- రేఖాగణిత సూత్రాలు యజ్ఞయాగాదులలో కల్పసూత్రాలుగాను, తర్వాతి కాలంలో సులభ సూత్రాలు గాను వృద్ధి చెందాయి.
- బౌద్ధాయనుడు, అపస్తంభ, కాత్యాయన మొదలగువారు సులభసూత్ర కర్తలుగా ప్రసిద్ధికెక్కారు.
- క్రీ.పూ. 600వ సంవత్సరంనకు చెందిన బౌద్ధాయనుడు అనే భారతీయ గణిత శాస్త్రవేత్త "పైథాగరస్ సిద్ధాంతం" ప్రతిపాదించాడు. కానీ దీనికి లాక్షణిక ఉపపత్తిని ఇతను అందివ్వలేదు.
- ఈ సిద్ధాంతంనకు లాక్షణిక ఉపపత్తిని క్రీ.పూ. 540లో గ్రీకు శాస్త్రవేత్త పైథాగరస్ అందించాడు.
- క్రీ.పూ. 300 నుండి క్రీ.శ. 300 వరకు గల కాలంలో మనదేశంలో జైనుల కృషివలన రేఖాగణితం గొప్ప ప్రగతి సాధించింది.
- ఈ కాలంలోనే "స్థానాంగ సూత్రము" అనే జ్యామితి గ్రంథం రచింపబడింది.
- భారతదేశ రేఖాగణిత అభివృద్ధిలో విశేష కృషి చేసిన వారిలో ఆర్యభట్ట (కీ.శ. 499, బ్రహ్మగుప్తుడు (క్రీ.శ.628), మహావీరాచార్యుడు (క్రీ.శ. 850), శ్రీధరాచార్యుడు (క్రీ.శ. 9000), భాస్కరాచార్యుడు (క్రీ.శ. 1150), నారాయణ పండితుడు (క్రీ.శ. 1356), మునీశ్వరుడు (కీ.శ.1603)లు ముఖ్యులు.
- థేల్స్ (కీ.పూ. 640-546), పైథాగరస్ (కీ.పూ. 580-500), ప్లేటో (క్రీ.పూ. 429-347) మొదలగు శాస్త్రవేత్తల కృషి వలన రేఖాగణితం అభివృద్ధి చెందినది.
- ప్రముఖ గ్రీకు శాస్త్రవేత్త "యూక్లీడు" తన కాలం నాటికి అందుబాటులో ఉన్న రేఖాగణిత సంబంధాలను అన్నింటిని 13 భాగాలలో క్రమపద్ధతిలో అమర్చి "ది ఎలిమెంట్స్" అనే గ్రంథాన్ని రచించాడు.
- ఈ గ్రంథంలో అమర్చిన రేఖాగణిత సత్యాలన్నీ గొప్ప తార్కికవాదంతో కూడిన తీర్మానాలు
- "రేఖాగణిత ప్రయోగాత్మక పద్ధతి "గొప్ప గణిత శాస్త్రవేత్త యూక్లీడు కే చెందినది.
- అందువలన యూక్లీడును రేఖాగణిత పితామహుడు అని అంటాడు.

## తలము, రేఖలు-రకాలు

బిందువు : ఒక పెన్సిల్‌తో ఏదైనా కాగితంపై ఒక చిన్న చుక్కను పెట్టినప్పుడు కనిపించే ఆకారాన్ని బిందువు అని అంటారు.

సమతలం : అనంత బిందువుల సముదాయాన్ని సమతలం అంటారు. సమతలంలో అనంత బిందువులు ఉండును.

రేఖాఖండం : సమతలంలోని ఏవైనా రెండు బిందువులను వాటిమధ్యలో గల అన్ని బిందువుల మీదుగా కలిపితే ఏర్పడే రేఖను రేఖాఖండం అని అంటారు. రేఖాఖండంనకు తొలి. తుది బిందువులు ఉండును.




సమతలంలో అనునవి ఏవైనా రెండు బిందువుల అయితే ఈ రెండు బిందువులను వాటిమధ్యలో గల అన్ని బిందువుల మీదుగా కలపడం ద్వారా ఏర్పడే రేఖాఖండాన్ని $\overline{AB}$ గా సూచిస్తాం. ఇక్కడ A ను తొలి బిందువు అని, B ని తుది బిందువు అని అంటారు.

సరేఖీయ బిందువులు : మూడు లేదా అంతకన్నా ఎక్కువ బిందువులు ఒకే రేఖపై ఉంటే ఆ బిందువులను సరేఖీయ బిందువులు (Collinear points) అని అంటారు.

గమనిక : సమతలంలోని ఏవైనా సరేఖీయాలు కాని n బిందువుల ద్వారా గరిష్ఠంగా గీయగలిగే రేఖాఖండాల సంఖ్య = $\frac{n(n-1)}{2}$

సాధన : ఈ ప్రశ్నలో n = 10 కనుక గరిష్ఠంగా నిర్మించగలిగే త్రిభుజాల సంఖ్య

$$\therefore \frac{n(n-1)}{2} = \frac{10x9}{2} = 45$$

కిరణము : ఏదైనా రేఖాఖండాన్ని ఒకవైపు పొడిగించగా ఏర్పడే రేఖను కిరణము అని అంటారు. కిరణమునకు తొలి బిందువు ఉండును. తుది బిందువు ఉండదు.

- సమతలంలోని ఏదైనా ఒక బిందువు A నుండి మొదలై B అనే బిందువు గుండా పోయే కిరణాన్ని $\overrightarrow{AB}$ గా సూచిస్తాం. ఇక్కడ A ని తొలిబిందువు అని అంటారు. తుది బిందువు గుర్తించలేము.




సరళరేఖ : రేఖాఖండంను ఇరువైపులా (రెండువైపులా) పొడిగించగా ఏర్పడే రేఖను సరళరేఖ అని అంటారు. సరళరేఖకు తొలి, తుది బిందువులు ఉండవు.




- సమతలంలోని ఏవైనా రెండు బిందువులు A, B ల గుండా పోయే సరళరేఖను $\overleftrightarrow{AB}$ సూచిస్తాం.

గమనిక : సమతలంలోని ఏదైనా ఒక బిందువుగుండా అనంత సరళరేఖలను గీయవచ్చు.

సమాంతర రేఖలు : సమతలంలోని ఏవైనా రెండు లేదా అంతకన్నా ఎక్కువ సరళరేఖలు ఒకదానినొకటి ఖండించుకోకపోతే (వాటికి ఉమ్మడి బిందువు) లేకపోతే ఆ రేఖలనుసమాంతర రేఖలు అని అంటారు.

- అనగా ఖండించుకోనని రేఖలను సమాంతర రేఖలు (Parelell Lines) అని అంటారు.
- సమాంతర రేఖలను ఉమ్మడి బిందువు (ఖండన బిందువు) ఉండదు.




- పై పటంలో $l, m$అనే రెండు సమాంతర రేఖలు అని అంటారు. వీటిని $l||m$ గా సూచిస్తాం.

గమనిక : సమతలంలోని సరేఖీయాలు కాని రేఖలను ఖండన రేఖలు అని అంటారు. ఖండన రేఖలకు ఒక ఉమ్మడి బిందువు (ఖండన బిందువు) ఉండును.




- పై పటంలోని రెండు సరళరేఖలు P అనే బిందువు వద్ద ఖండించుకొనుచున్నాయి. వీటి ఖండన బిందువు P అవుతుంది. దీనిని ఈ రేఖల ఉమ్మడి బిందువు అని కూడా అంటారు.

గమినిక: సమతలంలో ఉండేవన్నీ రెండు రకాల సరళరేఖలు. అని సమాంతర రేఖలు ఖండన రేఖలు.

- ఏవైనా రెండు రేఖలు ఖండించుకున్నప్పుడు మాత్రమేకోణము (Angle) ఏర్పడును.

కోణము : రెండు కిరణాలు ఖండించుకొనిన, ఏర్పడే ఖండన బిందువు వద్ద ఏర్పడిన ఖాళీ ప్రదేశాన్ని (అనగా రెండు కిరణాల మధ్య దూరాన్ని) కోణము అంటారు.

- కోణాన్ని సాధారణంగా θ తో సూచిస్తాం. కోణాన్ని డిగ్రీలలో కొలుస్తాం. అనగా కోణానికి ప్రమాణం డిగ్రీ. ఏదైనా కోణం విలువను 'కోణమానిని' తో కొలుస్తాం.




- పై పట్టంలో $\overline{OA}, \overline{OB}$ అనే రెండు కిరణాలు O అనే బిందువు వద్ద ఖండించుకొనుచున్నవి. ఈ ఖండన బిందువు వద్ద ఏర్పడిన కోణాన్ని లేదా$\angle BOA$గా సూచిస్తాం.

గమనిక 1 : కోణం విలువను ఖచ్చితంగా, సులభంగా కొలవానికి మనకు ఒక సాధనం అవసరం. ఈ కోణాలను కొలిచే సాధనాన్నే "కోణమాని" అంటారు.

గమనిక 2 : కోణాలను సాధారణంగా 3 పద్ధతుల ద్వారా కొలుస్తారు.

అవి: 1) షష్ట్యాంశమానము

2) శతాంశమానము

3) రేడియన్‌మానం

గమనిక 3 : షష్ట్యాంశమానంలో లంబకోణాన్ని 90 సమానభాగాలుగా చేసి ఒక్కొక్క సమాన భాగాన్ని డిగ్రీతో గుర్తించి, డిగ్రీని 60 సమానభాగాలుగా చేసి ఒక్కొక్కభాగాన్ని నిముషముగానూ, నిమిషాన్ని 60 సమాన భాగాలుగా చేసి ఒక్కొక్క సమానభాగాన్ని సెకన్‌గా గుర్తించారు. షష్ట్యాంశమానమును వర్తుల మానం అని కూడా అంటారు. ఈ విధానంలో కోణం విలువను డిగ్రీలలో కొలుస్తారు.

గమనిక 4 : శతాంశమనములో లంబకోణాన్ని 100 సమానభాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్ని గ్రేడ్‌గా గుర్తించి, గ్రేడ్‌ను 100 సమాన భాగాలు చేసి ఒక్కొక్క సమాన భాగాన్ని నిమిషముగానూ, నిమిషాన్ని 100 సమాన భాగాలుగా చేసి ఒక్కొక్క సమానభాగాన్ని సెకనుగానూ గుర్తించారు. శతాంమానములో కోణం విలువను గ్రేడ్‌లలో కొలుస్తారు.

గమనిక 5: రేడియన్ మానములో కోణం విలువను రేడియన్‌లలో కొలుస్తారు. ఈ విధానంలో 180o = రేడియన్లు అని అంటారు. $\frac{\pi}{2}$ = 90°

గమనిక 6 : ఏదైనా కోణము విలువను కొలిచే మూడు పద్ధతుల మధ్య సంబంధం ఈ క్రింది విధంగా ఉంటుంది.

90 డిగ్రీలు = $\frac{\pi}{2}$ రేడియన్లు = 100 గ్రేడ్లు

$\therefore 90° = \frac{\pi^c}{2} 100^g$

$\frac{\pi}{2}$

**Practice Bits**

1) కోణమును ఎన్ని పద్ధతుల ద్వారా కొలుస్తారు?
   1) 2 2) 1 3) 3 4) 4

2) ఈ క్రిందివానిలో కోణమును కొలిచే పద్ధతి?
   1) షష్ట్యాంశమానము 2)శతాంశమానము 3) రేడియన్‌మానం 4)పైవన్నీ

3) రేడియన్‌మానముకు గల మరొక పేరు?
   1) షష్ట్యాంశమానము 2) శతాంశమానము 3) రేడియన్‌మానం 4)వర్తులమానం

4) షష్ట్యాంశమానం (ఆంగ్లపద్ధతి)లో కోణానికి ప్రమాణం?
   1) డిగ్రీ 2) గ్రేడ్ 3) రేడియన్ 4) పైవన్నీ

5) శతాంశమానం (ఫ్రెంచ్‌పద్ధతి) లోకోణానికి ప్రమాణం?
   1) డిగ్రీ 2) గ్రేడ్ 3) రేడియన్ 4) పైవన్నీ

6) వర్తులమానం లేక రేడియన్ మానంలో కోణానికి ప్రమాణం?
   1) డిగ్రీ 2) గ్రేడ్ 3) రేడియన్ 4) పైవన్నీ

7) లంబకోణాన్ని 90 సమభాగాలుగా చేసి డిగ్రీగా గుర్తించి, డిగ్రీని 60 సమాభాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్ని నిముషముగానూ, నిమిషాన్ని 60 సమాన భాగాలుగా చేసి ఒక్కొక్క సమానభాగాన్ని సెకన్‌గా గుర్తించిన మానము?
   1) షష్ట్యాంశమానము 2) శతాంశమానము 3) రేడియన్‌మానం 4) పైవన్నీ

8) లంబకోణాన్ని 100 సమానభాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్ని గ్రేడ్‌గా గుర్తించి గ్రేడ్‌ను 100 సమాన భాగాలు చేసి ఒక్కొక్క సమాన భాగాన్ని నిమిషముగానూ, నిమిషాన్ని 100 సమాన భాగాలుగా చేసి ఒక్కొక్క సమానభాగాన్ని గ్రేడ్‌గానూ గుర్తించిన మానము?
   1) షష్ట్యాంశమానము 2) శతాంశమానము 3) రేడియన్‌మానం 4)పైవన్నీ

9) 1° = ?
   1) $(\frac{9}{10})^g$ 2) $(\frac{10}{9})^g$ 3) $10^g$ 4) $9^g$

10) $1^g$ = ?
   1) $(\frac{9}{10})°$ 2) $(\frac{10}{9})°$ 3) 10° 4) 9°

గమనిక 1 : గడియారంలో ముళ్ళు తిరిగే దిశను సవ్యదిశ (Clock direction)అని లేదా ఋణదిశ (-ve dircetion) అని అంటారు.

గమనిక 2 : గడియారంలో ముళ్ళు తిరిగే దిశకు అపసవ్య (Anti clock wise direction) దిశ అని లేదా ధనదిశ అని అంటారు.

గమనిక 3 : ఏదైనా కోణం విలువను అపసవ్యదిశ (Anti clock wise direction) లో కొలిస్తే ఆ కోణాన్ని ధనకోణము లేదా ఊర్ధ్వ కోణము అని అంటారు.



గమనిక 4 : ఏదైనా కోణం విలువను సవ్యదిశ (Clock wise direction) లో కొలిస్తే ఆ కోణాన్ని ఋణకోణము లేదా నిమ్న కోణము అని అంటారు.




- కోణాల కొలతలు (విలువలు) ఆధారంగా కోణాలకు వివిధ పేర్లను నిర్ణయించారు. అవి.

1) లంబకోణము : ఏదైనా కోణం విలువ (కొలత) 90o అయితే ఆ కోణాన్ని లంబ కోణము (Right angle) లేదా సమకోణము అంటారు.




2) అల్ప (లఘు) కోణము : ఏదైనా కోణం విలువ సున్నా డిగ్రీలు (0o) కన్నా ఎక్కువ, 90° కన్నా తక్కువగా ఉంటే ఆ కోణాన్ని అల్పకోణం లేదా లఘుకోణం (Acute angle) అని అంటారు




- ఈ కోణం విలువను $0° < \theta < 90°$ గా లేదా $\theta \in (0°, 90°)$ గా సూచించవచ్చు.

3) అధిక (గురు) కోణము : ఏదైనా కోణం విలువ 90° కన్నా ఎక్కువ, 180° కన్నా తక్కువగా ఉంటే ఆ కోణాన్ని అధికకోణం లేదా గురుకోణం (Abtuse angle) అని అంటారు.




4) పరావర్తన కోణం : ఏదైనా కోణం విలువ 180° కన్నా ఎక్కువ, 360° కన్నా తక్కువగా ఉంటే ఆ కోణాన్ని పరావర్తన కోణం (Reflective angle) అని అంటారు.




- $180° < \theta < 360°$

5) సంపూర్ణ కోణము : 360° విలువ కలిగిన కోణాన్ని సంపూర్ణ కోణము అంటారు. వృత్తంలోని కోణము సంపూర్ణ కోణము అవుతుంది.

6) పూరక కోణాలు : ఏవైనా రెండు కోణాల మొత్తం విలువ 90° అయితే ఆ కోణాల ను పూరక కోణాలు అని అంటారు. వీటిలో ఒక కోణాన్ని రెండవ దానికి పూరక కోణము అని అంటారు.

పూరక కోణాల జతలు క్రింది విధంగా ఉంటాయి.

1) (30°,60°) 2) (18°,72°), 3) (20°,70°), 4) (24°,66°)

- 40° లకు పూరక కోణము = ? (జవాబు : 50°)
- 19° లకు పూరక కోణము = ? (జవాబు : 71°)

Model Que 1 : ఒక కోణము దాని పూరక కోణానికి రెట్టింపు అయితే ఆ కోణము విలువ కనుక్కోండి.

సాధన :

| కోణము | పూరక కోణము |
|---|---|
| $2x$ | $x$ |

రెండు కోణాల మొత్తం విలువ 90o అయితే వాటిని పూరక కోణాలు అంటారు. కనుక....

$\therefore 2x + x = 90^0$

$\Rightarrow 3x = 90^0$

$\Rightarrow x = \frac{90^0}{3}$

$\Rightarrow x = 30^0$

$\therefore$ ఆ కోణం విలువ = $2x = 2\,(30^0) = 60^0$

Model Que 2 : ఒక కోణము దాని పూరక కోణానికి   రెట్లు అయితే ఆ కోణము విలువ కనుక్కోండి.

సాధన :

| కోణము | పూరక కోణము |
|---|---|
| $2x$ | $7x$ |

$\therefore 2x + 7x = 90^0$

$\Rightarrow 9x = 90^0$

$\Rightarrow x = \frac{90^0}{9}$

$\Rightarrow x = 10^0$

$\therefore$ ఆ కోణం విలువ = $2x = 2\,(10^0) = 20^0$

రెండుకోణాల మొత్తం విలువ90° అయితే వాటిని పూరకకోణాలు అంటారు. కనుక ...

$\therefore 2x + 12^0 + x - 27^0 = 180^0$

$\Rightarrow 3x - 15 = 180^0$

$\Rightarrow 3x = 195^0$

$\Rightarrow x = \frac{195}{3}$

$\Rightarrow x = 62^0$

7) సంపూరక కోణాలు : ఏవైనా రెండు కోణాల మొత్తం విలువ 180° అయితే ఆకోణాలను సంపూర్ణ కోణాలు అని అంటారు. వీటిలో ఒక కోణాన్ని రెండవ దానికి సంపూర్ణ కోణము అని అంటారు.

సంపూర్ణ కోణముల జతలు క్రింద విధంగా ఉండును.

1) (30°,150°), 2) (40°, 140°) 3) (70°,100°), 4) (45°,135°)

- 37° లకు సంపూరక కోణము = ? (జవాబు : 143°)
- 88° లకు సంపూరక కోణము = ? (జవాబు : 92°)

Model Que 1 : $(2x+12)^0$, $(x-27)^0$ అనునవి సంపూరక కోణాలైతే x విలువ ఎంత?

సాధన : ఏవైనా రెండు కోణాల మొత్తం విలువ 180° అయితే ఆ కోణాలను సంపూరక కోణాలు అని అంటారు. కనుక...

గమనిక : ఏవైనా రెండు అసన్నకోణాల మొత్తం విలువ 180o అయితే ఆ కోణాలను రేఖీయ ద్వయము అని అంటారు.




- పై పటంలో ∠AOC, ∠BOC లను రేఖీయ ద్వయము అంటారు.ఈ రెండు కోణాలు కలిసి సరళకోణాన్ని ఏర్పరుస్తాయి.

## Practice Bits

11) రేఖాగణిత పితామహుడు?

1) ఆర్యభట్ట 2) పైథాగరస్ 3) యూలర్ 4) యూక్లిడు

12) మొట్టమొదటి సారిగా దీర్ఘచతురస్ర వైశాల్యానికి సూత్రాలు కనుగొన్నవారు?

1) చైనీయులు 2) అమెరికన్లు 3) బాబిలోనియన్లు 4) భారతీయులు

13) మొట్టమొదటి సారిగా చతురస్ర వైశాల్యానికి సూత్రాలు కనుగొన్నవారు?

1) చైనాయులు 2) అమెరికన్లు 3) బాబిలోనియన్లు 4)భారతీయులు

14) మొట్టమొదటి సారిగా దీర్ఘచతురస్ర, చతురస్ర, చుట్టుకొలతలకు సూత్రాలు కనుగొన్న వారు?
1) చైనీయులు 2) అమెరికన్లు 3) బాబిలోనియన్లు 4)భారతీయులు

15) క్రీ.పూ. 300 సం.లో గ్రీకు దేశానికి చెందిన ఏ ప్రముఖ గణితశాస్త్రవేత్త కృషితో రేఖా గణితం శాస్త్రీయరూపం పొందినది?
1) ఆర్యభట్ట 2) పైథాగరస్ 3) యూలర్ 4) యూక్లీడు

16) క్రీ.పూ. 300 సం.ల నుండి క్రీ.శ. 300 సం.ల వరకు గల కాలంలో మనదేశంలో ఎవరి కృషి వలన రేఖా గణితం గొప్ప ప్రగతి సాధించినది?
1) అరబ్బులు 2) చైనీయులు 3) అమెరికన్లు 4) జైనులు

17) భారతదేశంలో యుగ్నయాగాదులకు కావలసిన సాంకేతిక కళగా...... ను నేర్చుకున్నారు?
1) అంకగణితం 2) రేఖాగణితం 3) బీజగణితం 4) వ్యాపారగణితం

18) పూర్వకాలంలో భూమిని కొలవడానికి ఉపయోగించిన శాస్త్రం?
1) అంకగణితం 2) రేఖాగణితం 3) బీజగణితం 4) వ్యాపారగణితం

19) "ది ఎలిమెంట్స్" అనే గ్రంథ రచించిన ప్రముఖ గణితశాస్త్రవేత్త?
1) యూక్లీడు 2) ఆర్కిమెడిస్ 3) బౌద్ధాయనుడు 4) థేల్స్

20) ఈజిప్టులోని నైలునది పొంగిపొర్లడం వలన వరద ముంపుకు గురైన పొలాల హద్దులను గుర్తించేదుకు, వాటి వైశాల్యాలను గణించేందుకు ఈజిప్టు ప్రజలకు ఉపయోగపడినది?
1) బీజగణితం 2) రేఖాగణితం 3) అంకగణితం 4) వ్యాపారగణితం

21) భూమిని కొలిచేందుకు ఉపయోగపడునది?
1) బీజగణితం 2) రేఖాగణితం 3) అంకగణితం 4)వ్యాపారగణితం

22) నేడు చిత్రకళ, భవననిర్మాణం, ఇంజనీరింగ్, డిజైనింగ్ రంగాలలో ఉపయోగపడునది?
1) బీజగణితం 2) రేఖాగణితం 3) అంకగణితం 4)వ్యాపారగణితం

23) రెండు కిరణాల సమ్మేళనాన్ని.... అంటారు.?
1) చాపము 2) కోణము 3) అంశము 4) డిగ్రీ

24) కోణాన్ని కొలవడానికి ఉపయోగించునది?
1) వృత్తలేఖిని 2) మూలమట్టాలు 3) స్కేలు 4) కోణమానిని

25) ఈ క్రింది వానిలో కోణాన్ని కొలవడానికి ఉపయోగించే మానము?
1) షష్ట్యాంశ 2) శతాంశ 3) రేడియన్ 4) పైవన్నీ

26) షష్ట్యాంశ మానంలో కోణాన్ని కొలుచుటకు ప్రమాణం?
1) డిగ్రీలు 2) గ్రేడ్‌లు 3) రేడియన్‌లు 4) పైవన్నీ

27) శతాంశ మానంలో కోణాన్ని కొలుచుటకు ప్రమాణం?
1) డిగ్రీలు 2) గ్రేడ్‌లు 3) రేడియన్‌లు 4) పైవన్నీ

28) రేడియన్ మానంలో కోణాన్ని కొలుచుటకు ప్రమాణం?
1) డిగ్రీలు 2) గ్రేడ్‌లు 3) రేడియన్‌లు 4) పైవన్నీ

29) జామెట్రీ బాక్స్‌లోని స్కేలు అంచు సూచించునది?
1) రేఖాఖండం 2) కిరణం 3) సరళరేఖ 4) పైవన్నీ

30) 7వ తరగతి పాఠ్యపుస్తకం యొక్క ఒక అంచు సూచించునది?
1) రేఖాఖండం 2) కిరణం 3) సరళరేఖ 4) పైవన్నీ

31) గడియారంలో సమయం రాత్రి 2 గంటలు అయినప్పుడు రెండు ముళ్లల మధ్య కోణం?
1) లఘు 2) గురు 3) సరళ 4) సంపూర్ణ

32) గడియారంలో సమయం సాయంత్రం 5 గంటలకు రెండు ముళ్లల మధ్య కోణం ?
1) లఘు 2) గురు 3) సరళ 4) సంపూర్ణ

33) గడియారంలో సమయం 3 గంటలకు ముళ్లల మధ్య కోణం?
1) లఘు 2) గురు 3) సరళ 4) లంబ

34) గడియారంలోని రెండు ముళ్లు వ్యతిరేఖ దిశలను సూచిస్తూ ఉంటే వాటి మధ్య కోణం?
1) లఘు 2) గురు 3) సరళ 4) శూన్య

33) గడియారంలోని రెండు ముళ్లు ఒకే దిశను సూచిస్తూ ఉంటే వాటి మధ్య కోణం?
1) లఘు 2) గురు 3) సరళ 4) శూన్య

36) సమతలంలోని ఏవైనా రెండు బిందువులను కలుపగా ఏర్పడేది?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

37) రేఖాఖండమును ఒకవైపు పొడగించగా ఏర్పడేది?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

38) రేఖాఖండమును రెండువైపులా పొడగించగా ఏర్పడేది?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

39) క్రింది వానిలో దేనికి తొలి, తుది బిందువులను గుర్తించవచ్చు?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

40) క్రింది వానిలో దేనికి తొలి బిందువును గుర్తించి, తుది బిందువును గుర్తించలేము?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

41) క్రింది వానిలో దేనికి తొలి, తుది బిందువులను గుర్తించలేము?
1) రేఖాఖండము 2) కిరణము 3) సరళరేఖ 4) రేఖ

42) క్రింది వానిలో సరియైనది గుర్తించండి?
1) రేఖాఖండము, సరళరేఖలు కిరణములోని భాగాలు
2) రేఖాఖండము, కిరణాలు సరళరేఖలోని భాగాలు
3) కిరణము, సరళరేఖలు రేఖాఖండములోని భాగాలు
4) కిరణము, సరళరేఖ, రేఖాఖండములోని భాగాలు

43) మూడు లేదా అంతకన్నా ఎక్కువ బిందువులు ఒకే రేఖపై ఉంటే ఆ బిందువును ... అంటారు?
1) మిళిత 2) అనుషక్త 3) ఖండన 4) సరేఖీయ

44) ఒక తలంలోని సరేఖీయాలు కాని బిందువు ద్వారా గీయగలిగే రేఖాఖండాల సంఖ్య?
1) ${}^{n}P_2$ 2) ${}^{n}C_2$ 3) $n^2$ 4) n!

45) ఒక తంలోని సరేఖీయాలు కాని బిందువు ద్వారా గీయగలిగే త్రిభుజాల సంఖ్య?
1) ${}^{n}P_3$ 2) ${}^{n}C_3$ 3) $n^3$ 4) n!

46) ఒక తలంలోని సరేఖీయాలు కాని బిందువు ద్వారా గీయగలిగే రేఖాఖండాల సంఖ్య?
1) $\frac{n(n-1)}{2}$ 2) $\frac{n(n+1)}{2}$
3) $\frac{n(n-1)(n-2)}{6}$ 4) $\frac{n(n+1)(n+2)}{6}$

47) ఒక తలంలోని సరేఖీయాలు కాని బిందువు ద్వారా గీయగలిగే త్రిభుజాల సంఖ్య?
1) $\frac{n(n-1)}{2}$ 2) $\frac{n(n+1)}{2}$
3) $\frac{n(n-1)(n-2)}{6}$ 4) $\frac{n(n+1)(n+2)}{6}$

48) తలంలోని సరేకీయాలు కాని 10 బిందువుల ద్వారా గరిష్ఠంగా ఎన్ని రేఖాఖండాలు గీయవచ్చు?
1) 45 2) 120 3) 90 4) 720

49) తలంలోని సరేఖీయాలు కాని 10 బిందువుల ద్వారా గరిష్ఠంగా ఎన్ని త్రిభుజాలు గీయవచ్చు?
1) 45 2) 120 3) 90 4) 720

50) ఒక తలంలో గల సరేఖీయాలు కాని 10 బిందువుల ద్వారా నిర్మించగలిగే రేఖఖండాల సంఖ్య త్రిభుజాల సంఖ్య అయితే ?
1) 8 : 3 2) 3 : 8 3) 12 : 9 4) 8 : 5

51) ఒక తలంలో ఉన్న 12 బిందువులలో 5 సరేఖీయ బిందువులు. అయితే ఈ బిందువుల ద్వారా గరిష్ఠంగా నిర్మించగలిగే త్రిభుజాల సంఖ్య?
1) 220 2) 210 3) 230 4) 35

52) రెండు కిరణాలు వాటి తొలిబిందువుల వద్ద ఖండించుకుంటే వాటి మధ్యలో ఏర్పడే దూరాన్ని ...... అంటారు.?
1) చాపము 2) సెక్టారు 3) కోణము 4) వాలు

53) కోణమునకు ప్రమాణము?
1) డిగ్రీ 2) ఆంపియర్ 3) యూనిట్లు 4) అడుగులు

54) సాధారణంగా కోణమును దేనితో సూచిస్తారు?
1) $\pi$ 2) $\theta$ 3) 4) $\Upsilon$

55) ఏదైనా కోణం విలువ 90° అయితే ఆ కోణాన్ని ........ అంటారు?
1) అధిక కోణం 2) అల్పకోణం 3) లంబకోణం 4) సరళకోణం

56) లంబకోణానికి గల మరొక పేరు?
1) అధికకోణం 2) లఘుకోణం 3) సమకోణం 4) సంపూర్ణకోణం

57) ఏదైనా కోణం విలువ 0° కన్నా ఎక్కువ, 90° కన్నా తక్కువగా ఉంటే అది?
1) అధికకోణం 2) అల్పకోణం 3) లంబకోణం 4) సరళకోణం

58) ఏదైనా కోణం విలువ 0° కన్నా ఎక్కువ, 90° కన్నా తక్కువగా ఉంటే అది?
1) గురుకోణం 2) లఘుకోణం 3) సంపూర్ణకోణం 4) పూరకకోణం

59) ఏదైనా కోణం విలువ 90° కన్నా ఎక్కువ, 180° కన్నా తక్కువగా ఉంటే అది?
1) అధికకోణం 2) అల్పకోణం 3) లంబకోణం 4) సరళకోణం

60) ఏదైనా కోణం విలువ 90° కన్నా ఎక్కువ, 180°వ కన్నా తక్కువగా ఉంటే అది?
1) గురుకోణం 2) లఘుకోణం 3) సంపూరకకోణం 4)పూరకకోణం

61) ఏదైనా కోణం విలువ 180° లకు సమానమైతే అది ?
1) అధికకోణం 2) అల్పకోణం 3) లంబకోణం 4)సరళకోణం

62) ఏదైనా కోణం విలువ 180° కన్నా ఎక్కువ, 360° కన్నా తక్కువగా ఉంటే అది?
1) సంపూరక కోణం 2) పూరకకోణం 3) పరావర్తనకోణం 4)సంపూర్ణకోణం

63) ఏదైనా కోణం విలువ 360° సమానమైతే ఆ కోణం?
1) సంపూరక కోణం 2) పూరకకోణం 3) పరావర్తనకోణం 4) సంపూర్ణకోణం

64) వృత్తంలోని కోణము?
1) సంపూరక కోణం 2) పూరకకోణం 3) పరావర్తనకోణం 4)సంపూర్ణకోణం

65) సరళరేఖపై ఉండే కోణం?
1) 90° 2) 180° 3) 360° 4) 0°

66) క్రిందివానిలో అల్ప (లఘు) కోణము?
1) $0^0 < \theta < 90^0$ 2) $90^0 < \theta < 180^0$
3) $180^0 < \theta < 360^0$ 4) $90^0 \le \theta \le 180^0$

67) క్రింది వానిలో అధిక (గురు) కోణము?
1) $0^0 < \theta < 90^0$ 2) $90^0 < \theta < 180^0$
3) $180^0 < \theta < 360^0$ 4) $90^0 \le \theta \le 180^0$

68) ఈ క్రింది వానిలో పరావర్త కోణం?
1) $0^0 < \theta < 90^0$ 2) $90^0 < \theta < 180^0$
3) $180^0 < \theta < 270^0$ 4)$180^0 \le \theta \le 360^0$

69) సరళకోణము విలువ ఎల్లప్పుడు ..... తో సమానము.
1) 90° 2) 270° 3) 180° 4) 360°

70) సంపూర్ణకోణము విలువ ఎల్లప్పుడు ....... తో సమానము?
1) 90° 2) 270° 3) 180° 4) 360°

71) ఏవైనా రెండు కోణాల మొత్తం విలువ 90° లు అయితే అవి ........
1) పూరక కోణాలు 2) సంపూరకకోణాలు 3) సరళకోణాలు 4)నిమ్నకోణాలు

72) ఏవైనా రెండు కోణాల మొత్తం విలువ 180° లు అయితే అవి ........
1) పూరక కోణాలు 2) సంపూరకోణాలు 3) సరళకోణాలు 4)నిమ్నకోణాలు

73) రెండు సరళరేఖలు ఒకదానికి మరొకటి సమాంతరంగా ఉంటే వాటి మధ్య కోణం?
1) 0° 2) 180° 3) 0°లేదా180° 4)0°మరియు180°

74) రెండు సరళరేఖలు ఒకదానికి మరొకటి లంబంగా ఉంటే వాటిమధ్యకోణం?
1) 90° 2) 180° 3) 0°లేదా 180° 4)0°

75) క్రింద వానిలో సరికానిది గుర్తించండి?
1) 72°, 18° లు పూరక కోణాలు 2) 60°, 120° లు సంపూర్ణకోణాలు
3) 83° కి పూరకకోణం 7° 4) 210° లకు సంపూరక కోణం150°

76) ఏవైనా రెండు సరళరేఖలు ఒకదానినొకటి ఖండించుకొన్నప్పుడు ఏర్పడే కోణాలెన్ని?
1) 2 2) 4 3) 6 4) 1

77) ఈ క్రిందివానిలో రేఖాఖండాన్ని సూచించునది?
1) $\overrightarrow{AB}$ 2) $\overrightarrow{AB}$ 3) $\overleftrightarrow{AB}$ 4) $\overline{AB}$

78) క్రింది రేఖాఖండం నుండి ఎన్ని రేఖాఖండాలు సూచించవచుచ?




1) 6 2) 3 3) 4 4) 1

79) క్రింది పటంలో ఎన్ని రేఖాఖండాలు కలవు?




1) 1 2) 4 3) 5 4) 10

80) ఈ క్రింది వానిలో అల్పకోణాన్ని గుర్తింపుము?



81) ఈ క్రిందివానిలో పరావర్తన కోణం ఏది?



82) ఈ క్రిందివానిలో సమాంతర రేఖల జత?



83) ఈ క్రింది వానిలో లంబరేఖల జత?



84) రెండు కోణాల మొత్తం 90° లు అయిన ఆ కోణాలను .......?
1) పూరక 2) లఘు 3) లంబ 4) సంపూరక

85) 43° యొక్క పూరక కోణం?
1) 67° 2) 37° 3) 77° 4) 47°

86) 58° యొక్క పూరక కోణం?
1) 52° 2) 32° 3) 42° 4) 62°

87) 89° ల యొక్క పూరక కోణం?
1) 3° 2) 11° 3) 1° 4) 19°

88) రెండు కోణాలు ఒకదానినొకటి పూరకాలు మరియు సమానాలు అయిన అవి?
1) 45°,45° 2) 50°,50° 3) 90°,90° 4) 65°,65°

89) పూరక కోణాలు ఎల్లప్పుడూ ?
1) అధికకోణాలు 2) అల్పకోణాలు 3) లంబకోణాలు 4) సంపూరక కోణాలు

90) రెండు కోణాల మొత్తం 180° అయిన అవి?
1) పూరక కోణాలు 2) అధికకోణాలు 3) లంబకోణాలు 4)సంపూరకకోణాలు

91) 130° ల యొక్క సంపూరక కోణం?
1) 40° 2) 80° 3) 50° 4) 60°

92) 100° ల యొక్క సంపూరక కోణం?
1) 50° 2) 40° 3) 80° 4) 60°

93) ఒక రేఖకు గల అంత్యబిందువుల సంఖ్య?
1) 0 2) 1 3) 2 4) 3

94) రేఖాఖండానికి గల అంత్యబిందువుల సంఖ్య?
1) 1 2) 2 3) 3 4) 4

95) రేఖాఖండం దేనిలో భాగం?
1) రేఖాఖండం 2) కిరణం 3) రేఖ 4) కోణం

96) క్రిందివానిలో కొలవదగినది?
1) బిందువు 2) కిరణం 3) రేఖ 4) రేఖాఖండం

97) AB రేఖాఖండాన్ని క్రింది విధంగా సూచిస్తాం?
1) $\overline{AB}$ 2) $\overleftrightarrow{AB}$ 3) $\overrightarrow{AB}$ 4) $\overleftarrow{AB}$

98) రేఖాఖండాన్ని క్రింద పరికరంచే నిర్మించవచ్చు?
1) స్కేలు 2) వృత్తలేఖిని 3) కోణం 4) 1, 2

99) $\overline{AB} = \overline{BC}$ అయిన ABC సరళరేఖ యొక్క మధ్య బిందువు?
1) A 2) B 3) C 4) ఏదీకాదు

100) $\overline{AB}$ = 4.5 సెం.మీ., $\overline{BC}$ = 3.5 సెం.మీ. అయిన $\overline{AC}$ =?
1) 9సెం.మీ. 2) 8 సెం.మీ. 3) 6సెం.మీ. 4) 10సెం.మీ.

101) $\overline{AB}+\overline{BC} = \overline{AC}$ మరియు $\overline{AC}$ = 6 సెం.మీ. $\overline{AC}$= 12.5సెం.మీ. అయిన $\overline{BC}$ =?
1) 6.5సెం.మీ. 2) 6సెం.మీ. 3) 5.5సెం.మీ. 4) 7.5సెంమీ

102) ఒక కోణాన్ని రెండు సమభాగాలుగా విభజించు రేఖను..... అంటారు.?
1) లంబ సమద్విఖండన రేఖ 2) ఉన్నతి
3) కోణ సమద్విఖండన రేఖ 4) మధ్యగత రేఖ

103) ఒక రేఖకు మధ్యగా, లంబంగా గీచిన రేఖను ఆ రేఖకు ......అంటారు?
1) లంబ సమద్విఖండన రేఖ 2) ఉన్నతి
3) కోణ సమద్విఖండన రేఖ 4) మధ్యగత రేఖ

104) 100° యొక్క కోణ సమద్విఖండనరేఖతో ఏర్పడు కోణం?
1) 40° 2) 50° 3) 60° 4) 70°

105) $\overline{AB}$ = 15 సెం.మీ. అయిన దానిని సమద్విఖండన చేసిన ఏర్పడే రేఖాఖండాల పొడవు?
1) 8.5సెం.మీ. 2) 8సెం.మీ. 3) 7.5సెం.మీ. 4)7సెం.మీ.

106) $\overline{PQ} = 4\times \overline{QR}$ అయిన $\overline{QR}$ =?
1) $\frac{1}{4}\times\overline{PQ}$ 2) $\frac{1}{2}$ PQ 3) 4PQ 4) 2PQ

107) ........ తెలిసిన వృత్తాన్ని నిర్మించవచ్చు?
1) వ్యాసార్థం 2) చుట్టుకొలత 3) వ్యాసం 4)వృత్తకేంద్రం

108) $\overline{AB}$ = 3.6 సెం.మీ. అయిన 3 × $\overline{AB}$ = ?
1) 10.9 2) 12.9 3) 12.3 4)10.8సెం.మీ

109) $\overline{PQ}+\overline{QR} = \overline{PR}$ అయిన $\overline{PR}$ యొక్క మధ్య బిందువు?
1) R 2) P 3) Q 4)

110) 

o నుండి ∠x +∠y = ?
1) 145 2) 110° 3) 90° 4) 180°

111) 

ప్రక్కపటం నుండి∠ a +∠b = ?
1) 145° 2) 110° 3) 90° 4) 180°

112) రెండు కోణాలు ఒకదానితోకటి సంపూరకాలు మరియు సమానాలు అయిన అవి?
1) 90°,90° 2) 180°,180° 3) 45°,45° 4) 70°,70°

113) రెండు సంపూరక కోణాలు ఎల్లప్పుడూ?
1) రెండు సమ కోణాలు 2) రెండు అధిక కోణాలు
3) రెండు అల్ప కోణాలు 4) ఏదీకాదు

114) రెండు సంపూరక కోణాలలో ఒకటి.... మరొకటి .... అగుటకు అవకాశం లేదు. ?
1) అల్ప, అధిక 2) అధిక, పరావర్తన 3) అధిక, అల్ప 4) సంపూర్ణ, సరళ

115) 

ప్రక్కపటం నుండి యొక్క ఆసన్న కోణం?
1) <a 2) <c 3) 1, 2 4) పైవన్నీ

116) 

ప్రక్కపటం నుండి ఆసన్న కోణాల జతలు?
1) (∠a∠b), (∠b∠c),(∠c∠d) 2) (∠a∠b),(∠b,∠a),(∠d∠c)
3) (∠a∠b), (∠b∠d), (∠c∠d) 4) (∠a∠d), (∠b∠c), (∠c∠d)

117) ఒక జత ఆసన్న కోణాల మొత్తం 180° అయితే దానిని ...... అంటారు.?
1) రేఖీయద్వయం 2) సదృశకోణాలు 3) ఏకబాహ్య 4) ఏకాంతర

118) ఏవైనా రెండు రేఖలు, ఖండించుకొనిన ఏర్పడు శీర్షాభిముఖ కోణాలు?
1) అసమానాలు 2) సమానాలు 3) సంపూరకాలు 4) పూరకాలు

119) 

ప్రక్కపటం నుండి శీర్షాభిముఖ కోణాలు?
1) (∠1∠2),(∠2∠3) 2) (∠1∠4), (∠2∠3)
3) (∠1∠2),(∠3∠4) 4) (∠1∠3), (∠2∠4)

120) క్రింది పటం నుండి =?.


1) 85° 2) 45° 3) 75° 4) 55°

121) ఏవైనా రెండు సరళరేఖలు ఒకదానినొకటి ఖండించుకొన్నప్పుడు ఏర్పడే కోణాలెన్ని?
1) 2 2) 4 3) 6 4) 1

122) ఏవైనా రెండు సమాంతర రేఖలను మరొక మూడవ రేఖ రెండు వేరువేరు బిందువుల వద్ద ఖండిస్తే ఆ మూడవ రేఖ, మొదటి రెండు సమాంతర రేఖల యొక్క ....రేఖ?
1) పార్శ్వ 2) తిర్యక్ 3) మిలిత 4) అనుషక్త

123) ఏవైనా రెండు సమాంతర రేఖలను ఒక తిర్యక్ రేఖ ఖండించినపుడు ఏర్పడే కోణాలెన్ని ?
1) 4 2) 6 3) 8 4) 12

124) ఏవైనా రెండు సమాంతర రేఖలను ఒక తిర్యక్ రేఖ ఖండించినపుడు తిరక్ రేఖకు ఒక వైపు ఉండే అంతరకోణాల మొత్తం?
1) 90° 2) 180° 3) 360° 4) 0°

125) ఏవైనా రెండు సమాంతర రేఖలను ఒక తిర్యక్ రేఖ ఖండించినపుడు తిర్యక్ రేఖకు ఒకవైపు ఉండే బాహ్యకోణాల మొత్తం?
1) 90° 2) 180° 3) 360° 4) 0°

సూచన : (ప్రశ్నలు 126 నుండి 127 వరకు)
క్రింది పటంలో లు సమాంతర రేఖలు తిర్యక్‌రేఖ. అయితే క్రింది ప్రశ్నలకు సమాధానా లు రాయండి.



126) పై పటంలో శీర్షాభిముఖ కోణాల జతలు కానివి?

1) ∠2, ∠4 2) ∠3, ∠1 3) ∠6, ∠8 4) ∠7, ∠4

127) క్రింది వానిలో సరికానిది?

1) ∠7 + ∠8 = 180 2) ∠3 + ∠4 = 180

3) ∠7 + ∠6 = 180 4) ∠4 + ∠2 = 180

128) అనే రేఖలను అను రేఖ రెండు వేర్వేరు బిందువుల వద్ద ఖండించినచో లకు అను రేఖ ఒక?

1)ఉమ్మడిరేఖ 2) తిర్యక్‌రేఖ 3) సమలంబరేఖ 4)అనుషక్తరేఖ

129)  ప్రక్కపటంలో ఒక బాహ్య కోణాల జత కానిది?

1) (∠7,∠8) 2) (∠1, ∠2) 3) (∠5, ∠6) 4) (∠1, ∠8)

130) తిర్యక్ రేఖకు ఒకే వైపు ఏర్పడు ఒక బాహ్య, అంతర కోణాల జత?

1) ఏకాంతర కోణాలు 2) శీర్షాభిముఖ కోణాలు

3) సదృశ కోణాలు 4) ఏకబాహ్య కోణాలు

131)  ప్రక్క పటం నుండి ఒక సదృశకోణాల జత కానిది?

1) (∠2,∠6) 2) (∠3,∠7) 3) (∠1,∠4) 4) (∠5,∠1)

132) క్రింది పటంలో x:y:z = 3:4:5 అయితే క్రింది వానిలో సరికానిది?




1) $x = 45^0$ 2) $y=60^0$ 3) $z=75^0$ 4) $x+z=130^0$

## త్రిభుజము

- ఏదైనా మూడు రేఖాఖండాలచే ఏర్పడే సంవృత పటాన్ని త్రిభుజం అంటారు.
- త్రిభుజంలో మూడు భుజాలు, మూడు శీర్షాలు, మూడు అంతర కోణాలు ఉండును.
- త్రిభుజంలోని అంతరకోణాల మొత్తం 180o
- త్రిభుజంలో ఏ రెండు భుజాల పొడవుల మొత్తం అయినను మిగిలిన మూడవ భుజం పొడవు కన్నా ఎక్కువగా ఉండును, ఏ రెండు భుజాల పొడవుల మధ్య బేధం అయినను మిగిలిన మూడవ భుజం పొడవు కన్నా తక్కువగా ఉండును
- త్రిభుజంలోని కోణాల విలువలు ఆ కోణాలకు ఎదురుగా ఉండే భుజాల పొడవులపై ఆధార పడి ఉంటాయి. త్రిభుజంలో అన్నిటికన్నా ఎక్కువ పొడవు గల భుజానికి ఎదురుగా ఉండే కోణం ఆ త్రిభుజంలో అతి పెద్ద కోణం అవుతుంది. అన్నిటికన్నా తక్కువ పొడవు గల భుజానికి ఎదురుగా ఉండే కోణం ఆ త్రిభుజంలో అతిచిన్న కోణం అవుతుంది.
- త్రిభుజంలో ఏవైనా రెండు అంతరకోణాల మొత్తం వాటికి ఎదురుగా ఉండే బాహ్యకోణానికి సమానం అవుతుంది.
- ఏదైనా త్రిభుజంలో కనీసం ఒక లఘు (అల్ప)కోణం ఉండవచ్చు
- ఏదైనా త్రిభుజంలో ఒకేఒక అధిక(గురు)కోణం ఉండవచ్చు.
- ఒక సమతలంలో ఉన్న సరేఖీయాలు కాని బిందువుల ద్వారా గీయగలిగే

  1) రేఖాఖండాల సంఖ్య = $\frac{n(n-1)}{2}$ 2) త్రిభుజాల సంఖ్య = $\frac{n(n-1)(n-2)}{6}$
- ఏదైనా త్రిభుజం యొక్క భూమి (లేదా ఆధారం, లేదా ప్రాతిపదిక) యూనిట్లు.
- ఎత్తు (ఉన్నతి లేదా అనురూప ఉన్నతి) యూనిట్లు అయితే ఆ త్రిభుజం యొక్క వైశాల్యం = bh చ.యూ.
- ఏదైనా త్రిభుజం యొక్క మూడు భుజాల పొడవులు అయితే ఆ త్రిభుజం యొక్క వైశాల్యం = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ చ.యూ.

  ఇక్కడ $s=\frac{a+b+c}{2}$ (దీనిని హెరాన్ సూత్రం అంటారు.)

## Practice Bits

133) మూడు రేఖాఖండాలచే ఏర్పడే సంవృత పటాన్ని ...... అంటారు.?

1) త్రిభుజం 2) చతుర్భుజం 3) బహుభుజి 4) అంగుల్యాకారం

134) త్రిభుజంలో అంతరకోణాల మొత్తం?

1) 180° 2) 360° 3) 120° 4) 0°

135) త్రిభుజంలో బాహ్యకోణాల మొత్తం?

1) 180° 2)360° 3) 120° 4) 0°

136) క్రింది వానిలో సరికానిది గుర్తించండి?

1) త్రిభుజంలోని కోణాలు వాటికి ఎదురుగా ఉండే భుజాల పొడవులపై ఆధారపడును

2) త్రిభుజంలోని భుజాలు వాటికి ఉండే కోణాల విలువలపై ఆధారపడును

3) త్రిభుజంలో అతిచిన్న భుజము అతిపెద్ద కోణానికి ఎదురుగా ఉండును

4) త్రిభుజంలో అతిచిన్న కోణము అతిచిన్న భుజముకు ప్రక్కనే ఉండును

137) ఒక త్రిభుజం ABC లో AB = 10cm, BC = 8cm, CA = 12 అయితే ఈ క్రిందివానిలో సరైనది గుర్తించండి.?

1) ∠A < ∠B < ∠C 2) ∠C > ∠B < ∠A

3) ∠C < ∠A> ∠B 4) ∠B > ∠C > ∠A

138) లో అయితే ఈ క్రిందివానిలో సరిఅయినది?

1) ∠A = ∠B 2) ∠B = ∠C 3) ∠C = ∠A 4) ∠B = ∠C

139) △ABC లో ∠A = 400, ∠B = 1000 , ∠C = 400 అయితే ఈ క్రిందివానిలో సరిఅయినది?

1) AB = AC 2) BC = BA 3) AB= BC 4) ఏదీకాదు

140) △ABC లో ∠B= 200, ∠C = 1400అయితే ఈ క్రిందివానిలో సరిఅయినది?

1) AB= AC 2) BC=BA 3) AB=BC 4) ఏదీకాదు

141) △ABC లో ∠B = 200, ∠C=1400 అయితే ఈ క్రిందివానిలో సరిఅయినది?

1) AB=AC 2) BC = BA 3) AB=BC 4) ఏదీకాదు

142) క్రిందివానిలో సరికానిది గుర్తించండి?

1) త్రిభుజంలో ఏ రెండు భుజాల పొడవులు మొత్తం అయినను మిగిలిన మూడవ భుజం పొడవు కన్నా ఎక్కువగా ఉంటుంది.

2) త్రిభుజంలో ఏ రెండు భుజాల పొడవుల మధ్య భేదం అయినను మిగిలిన మూడవ భుజం పొడవు కన్నా తక్కువగా ఉంటుంది.

3) త్రిభుజంలోని అంతర, దానికి ఎదురుగా ఉండే బాహ్యకోణాల మొత్తం 180o

4) త్రిభుజంలోని ఏవైనా రెండు అంతరకోణాల మధ్య భేదం వాటికి ఎదురుగా ఉండే బాహ్యకోణానికి సమానం.

143) క్రిందివానిలో త్రిభుజ నిర్మాణానికి ఉపయోగపడే భుజాల కొలతలు?

1) 7సెం.మీ.,10సెం.మీ.,19సెం.మీ., 2) 6సెం.మీ.,12సెం.మీ.,18సెం.మీ.,

3) 13సెం.మీ.,5సెం.మీ.,12సెం.మీ., 4) 3సెం.మీ.,10సెం.మీ.,7సెం.మీ.,

144) ఒక త్రిభుజానికి

1) మూడు భుజాలు కలవు 2) మూడు కోణాలు కలవు

3) మూడు శీర్షాలు కలవు 4) పైవన్నీయు

145) ABC నుండి A,B,Cలు

1) శీర్షాలు 2) భుజాలు 3) కోణాలు 4) ఏదీకాదు

146) AB కిరణాన్ని ఈ క్రింది విధంగా సూచిస్తాం?

1) $\overleftrightarrow{AB}$ 2) $\overline{AB}$ 3) $\overrightarrow{AB}$ 4) ఏదీకాదు

147) సరళరేఖను సూచించు విధం?
1) $\overleftarrow{AB}$ 2) $\overline{AB}$ 3) $\overrightarrow{AB}$ 4) $\overleftrightarrow{AB}$

148) అన్ని భుజాలు సమానంగా గల త్రిభుజం?
1) సమబాహు 2) సమద్విబాహు 3) విషమబాహు 4)లంబకోణ

149) మూడు కోణాలు అల్పకోనాలు గల త్రిభుజం?
1) లంబకోణ 2) అల్పకోణ 3) అధికకోణ 4) ఏదీకాదు

150) మూడు భుజాల పొడవులు వేర్వేరుగా గల త్రిభుజం?
1) లంబకోణ 2) విషమబాహు 3) సమద్విబాహు 4)సమబాహు

151) లంబకోణ త్రిభుజంలో ఒక కోణం?
1) $60°$ 2)$180°$ 3) $45°$ 4) $90°$

152) సమబాహు త్రిభుజంలో ప్రతికోణం?
1) $30°$ 2) $60°$ 3) $90°$ 4) $45°$

153) ఈ క్రిందివానిలో సమబాహు త్రిభుజ భుజాల కొలతలు?
1) 3సెం.మీ., 3సెం.మీ.,3సెం.మీ., 2) 3సెం.మీ.,3సెం.మీ.,4సెం.మీ.,
3) 3సెం.మీ.,4సెం.మీ.,5సెం.మీ., 4) ఏదీకాదు

154) ఈ క్రిందివానిలో సమద్విబాహు త్రిభుజాల కోణాలు?
1) $45°,60°,75°$ 2) $30°,60°,90°$
3) $70°, 70°, 40°$ 4) ఏదీకాదు

155) $45°, 45°, 90°$ లు ఏ త్రిభుజ కోణాలు?
1) లంబకోణ త్రిభుజం 2) సమద్విబాహు త్రిభుజం
3) లంబకోణ సమద్విబాహుత్రిభుజం 4) ఏదీకాదు

156) $\triangle ABC$ లో $\overline{AB}+\overline{BC}$?
1) $=\overline{AC}$ 2) $<\overline{AC}$ 3) $>\overline{AC}$ 4) ఏదీకాదు

157) ABCలో అసత్యం కానిది?
1) $\overline{AB}-\overline{BC}>\overline{AC}$ 2) $\overline{BC}-\overline{CA}>\overline{AB}$
3) $\overline{AB}+\overline{BC}>\overline{AC}$ 4) $\overline{BC}-\overline{AB}>\overline{AC}$

158) ఈ క్రింది వానిలో త్రిభుజ భుజాల కొలతలు సూచించేవి?
1) 4సెం.మీ., 9 సెం.మీ., 5 సెం.మీ., 2) 11సెం.మీ.,8సెం.మీ.,12సెం.మీ.,
3) 5సెం.మీ.,6సెం.మీ.,12సెం.మీ., 4) 7సెం.మీ.,5సెం.మీ.,13సెం.మీ.,

159) ఒక త్రిభుజాన్ని నిర్మించుటకు ఎన్ని స్వతంత్ర కొలతలు కావాలి?
1) 4 2) 3 3) 2 4) 5

160) ఒక సమబాహు త్రిభుజం నిర్మించుటకు ఎన్ని స్వతంత్ర కొలతులు కావాలి?
1) 1 2) 2 3) 3 4) 4

161) ఒక త్రిభుజం నిర్మించుటకు ఈ క్రిందివానిలో సరియైనది?
1) మూడు భుజాల కొలతలు
2) రెండు భుజాల కొలతలు మరియు వాటి మధ్య కోణం ఇచ్చినపుడు
3) రెండు కోణాలు మరియు వాటి మధ్య భుజం కొలత ఇచ్చినపుడు
4) పైవన్నీయూ

162) a,b, cలు ఏవేని ఒక త్రిభుజం యొక్క 3 కొలతలైన ఈ క్రింది వానిలో సరియైనది?
1) $a + b > c$ 2) $b-a>c$ 3) $c-a<b$ 4) 1లేదా2

163) ఈ క్రింది ఏ కొలతలు త్రిభుజ నిర్మాణానికి అనుకూలం?
1) 4సెం.మీ., 5సెం.మీ.,6సెం.మీ., 2) 1సెం.మీ.,4సెం.మీ.,5సెం.మీ.,
3) 4సెం.మీ.,7సెం.మీ.,12సెం.మీ., 4) 5సెం.మీ.,3సెం.మీ.,9సెం.మీ.,

164) ఈ క్రిందివానిలో ఏవి త్రిభుజ కోణాలకు సంబంధించినవి?
1) $42°, 72°, 122°$ 2) $69°, 39°, 91°$
3) $38°, 72°, 70°$ 4) $36°, 84°, 72°$

165) XY=4.5 సెం.మీ.,YZ=4.5 సెం.మీ., $\angle Y= 90°$ అనునది ఏ రకమైన త్రిభుజం?
1) సమద్విబాహు త్రిభుజం 2) సమద్విబాహు లంబకోణ త్రిభుజం
3) లంబకోణ త్రిభుజం 4) సమబాహు త్రిభుజం

166) OK = KS = OS = 6.5 సెం.మీ., ల కొలతలతో ఏర్పడు త్రిభుజం ఒక?
1) సమబాహు 2) సమద్విబాహు 3) విషమబాహు 4) ఏదీకాదు

167) ఒక త్రిభుజం యొక్క రెండు భుజాల కొలతలు 6 సెం.మీ., 9 సెం.మీ., లు అయిన మూడవ భుజం కొలత (సెం.మీ.లలో)?
1) 2 2) 1 3) 3 4) 15

168) ఒక లంబకోణ త్రిభుజం నిర్మించవలెనన్న ఈ క్రింది వానిలో ఏవి అవసరం?
1) లంబకోణం 2) కర్ణం పొడవు
3) ఒక భుజం పొడవు 4) పైవన్నియూ

169) CAR లో CA = 9 సెం.మీ., $\angle A = 60^0$, AR= 9cm అది ఏ రకమైన త్రిభుజం?
1) సమద్విబాహు త్రిభుజం 2) సమద్విబాహు లంబకోణత్రిభుజం
3) సమబాహు త్రిభుజం 4) ఏదీకాదు

170) అల్పకోణ త్రిభుజానికి దాని ఉన్నతి?
1) ఎల్లప్పుడూ అంతరంగా ఉంటుంది 2) ఎల్లప్పుడూ బాహ్యంగా ఉంటుంది
3) ఎల్లప్పుడూ త్రిభుజ భుజంపైనే ఉంటుంది.
4) ఏదీకాదు

171) ఈ త్రిభుజానికి గీచిన లంబం ఎల్లప్పుడూ బాహ్యంగా ఉంటుంది?
1) అల్పకోణ త్రిభుజం 2) అధికోణ త్రిభుజం
3) లంబకోణ త్రిభుజం 4) ఏదీకాదు

172) ఒక త్రిభుజానికి గీయదగు మధ్యగత రేఖల సంఖ్య?
1) 1 2) 2 3) 3 4) 4

173) త్రిభుజ గురుత్వ కేంద్రాన్ని ఈ అక్షరంచే సూచిస్తాం?
1) I 2) G 3) S 4) O

174) ఒక త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం?
1) $90°$ 2) $180°$ 3) $270°$ 4) $360°$

175) $\triangle ABC$ లో $\angle A = 300$, $\angle B = 450$ అయిన $\angle C$ =?
1) $155°$ 2) $135°$ 3) $115°$ 4) $105°$

176) $\triangle ABC$ లో $A = 3\angle B$, $\angle C = 2\angle B$అయిన $\angle B$ = ?
1) $30°$ 2) $50°$ 3) $70°$ 4) $40°$

177) $\triangle ABC$ లంబకోణ త్రిభుజంలో రెండవ కోణం $60°$ లు అయిన మూడవ కోణం?
1) $40°$ 2) $50°$ 3) $30°$ 4) $90°$

178) ఒక త్రిభుజంలోని కోణాల నిష్పత్తి 1 : 2 : 3 అయిన అతిపెద్ద కోణం?
1) $40°$ 2) $60°$ 3) $90°$ 4) $30°$

179) ఒక త్రిభుజంలోని కోణాల నిష్పత్తి 2 : 3 : 4 అయిన అతి చిన్న కోణం?
1) $20°$ 2) $40°$ 3) $60°$ 4) $80°$

180) ఒక సమద్విబాహు త్రిభుజంలో ఒక కోణం $40°$ అయిన సమాన కోణాలలో ఒకటి?
1) $70°$ 2) $60°$ 3) $80°$ 4) $50°$

181) ప్రక్క పటం నుండి $\angle x$ =?




1) $20°$ 2) $30°$ 3) $40°$ 4) $50°$

182) ఒక త్రభుజంలోని బాహ్యకోణం దాని రెండు ....... మొత్తానికి సమానం.?
1) బాహ్యాభిముఖ కోణాల 2) అంతర, బాహ్య కోణాల
3) కోణ సమద్విఖండన రేఖల 4) అంతరాభిముఖ కోణాల

183) ఒక త్రిభుజంలోని రెండు కోణాలు 48°, 92° లు అయిన మూడవ కోణం?
1) 70° 2) 40° 3) 60° 4) 50°

184) ప్రక్కపటం నుండి $\angle x$ =?




1) 75° 2) 65° 3) 55° 4) 45°

185) ప్రక్క పటం నుండి $\angle z$ =?




1) 140° 2) 180° 3) 130° 4) 110°

186) ప్రక్క పటం నుండి $\angle x$ =? $\angle y$ = ?




1) 55°, 75° 2) 85°, 45° 3) 75°, 65° 4) 45°,85°

187) ఒక త్రిభుజానికి గీయదగు బాహ్య కోణాల సంఖ్య ........




1) 6 2) 3 3) 5 4) 4

188) ఒక త్రిభుజంలోని మూడు బాహ్య కోణాల మొత్తం?
1) 350° 2) 180° 3) 270° 4) 360°

189) ప్రక్క పటం నుండి $\angle ACD$ =?
1) 106° 2) 113° 3) 124° 4) 132°

190) ప్రక్క పటం నుండి $\angle Q = \angle R$= ?




[ QPR = $50^0$]
1) 75° 2) 45° 3)65° 4) 85°

191) సమబాహు త్రిభుజ బాహ్య కోణం = ?
1) 110° 2) 140° 3) 120° 4) 100°

192) ప్రక్కపటం నుండి x = y =?




1) 65° 2) 75° 3) 45° 4) 55°

193) ఒక త్రిభుజంలో ఒక శీర్షం నుండి దాని ఎదుటి భుజానికి గీచిన అతిచిన్న లంబ దూరాన్ని .........
1) మధ్యగతరేఖ 2) ఉన్నతి (ఎత్తు)
3) కోణసమద్విఖండన రేఖ 4) లంబసమద్విఖండన రేఖ

194) త్రిభుజంలోని మధ్యగత రేఖల ఖండన బిందువు?
1) పరికేంద్రం 2) గురుత్వకేంద్రం
3) అంతరకేంద్రం 4) లంబకేంద్రం

195) త్రిభుజంలోని గురుత్వ కేంద్రం (G) మధ్యగత రేఖను ఏ నిష్పత్తిలో విభజించును?
1) 2 : 1 2) 1 : 2 3) 3 : 2 4) 2:3

196) రెండు సంపూరక కోణముల మధ్య వ్యత్యాసం 32° అయిన వానిలో అల్పకోణం?
1) 126° 2) 116° 3) 106° 4) 74°

197) క్రింది పటంలో x =?




1) 50° 2) 60° 3) 80° 4) 40°

198) క్రింది పటంలో $l||m$ అయిన $x + y + z$ =?




1) 160° 2) 170° 3) 180° 4) 190°

199) త్రిభుజం $\Delta ABC$ లో $\angle A = 30^0$, $\angle B = 45^0$ అయిన $\angle C$ ని కనుగొనుము?
1) 95° 2) 85° 3) 105° 4) 115°

200) త్రిభుజం $\Delta ABC$ లో $\angle A = 3\angle B$ మరియు $\angle C = 2\angle B$ అయిన ఆ త్రిభుజంలో గరిష్ఠ కోణం విలువ?
1) 90° 2) 60° 3)30° 4) 45°

201) త్రిభుజం $\Delta ABC$ లో $\angle A = 3\angle B$ మరియు $\angle C = 2\angle B$ అయిన ఆ త్రిభుజంలో కనిష్ఠ కోణం విలువ?
1) 90° 2) 60° 3) 30° 4) 45°

202) త్రిభుజం $\Delta ABC$ లో $\angle A = 3\angle B$ మరియ $\angle C = 2\angle B$ అయిన ఆ త్రిభుజంలో విలువ?
1) 90° 2) 60° 3) 30° 4) 45°

203) త్రిభుజం $\Delta$ ABC లో $\angle A = 3\angle B$ మరియు $\angle C = 2\angle B$ అయిన ఆ త్రిభుజంలో విలువ?
1) 90° 2) 60° 3) 30° 4) 45°

204) త్రిభుజం $\Delta ABC$ లో $\angle A = 3\angle B$ మరియు $\angle C = 2\angle B$ అయిన ఆ త్రిభుజంలో విలువ?
1) 90° 2) 60° 3) 30° 4) 45°

205) రెండు త్రిభుజాల వైశాల్యాల నిష్పత్తి 4 : 3 మరియు వాటి ఎత్తుల నిష్పత్తి 3 : 4. వాటి భుజముల నిష్పత్తి ఎంత?
1) 2 : 3 2) 4 : 3 3) 16 : 9 4)4:9

206) ఒక త్రిభుజము $\Delta$ ABC లో AB= BC, $\angle B = x^0$ మరియు $\angle A = (2x-20^0)$ అయినప్పుడు $\angle B$ = ?
1) 30° 2) 40° 3) 44° 4)64°

207) ఒక చతురస్రము యొక్క భుజము 25% పెంచిన యెడల దాని యొక్క వైశాల్యము ఎంత శాతము పెరుగును?
1) 25% 2) 40.5% 3) 55% 4)56.25%

208) త్రిభుజం $\Delta ABC$ లో C వద్ద లంబకోణము కలదు. CD= AB మరియు $\angle A=55^0$ అయిన $\angle ACD$ = ?
1) 35° 2) 55° 3) 65° 4)45°

209) త్రిభుజం $\Delta ABC$ లో C వద్ద లంబకోణము కలదు. CD= AB మరియు $\angle A=55^0$ అయిన $\angle BCD$ =?
1) 35° 2) 55° 3) 65° 4)45°

210) త్రిభుజం$\Delta ABC$లో వద్ద లంబకోణము కలదు. $CD = AB$ మరియు $\angle A = 55^0$ అయిన $\angle ABC$ =?
1) 35° 2) 55° 3) 65° 4)45°

211) ఒక త్రిభుజంలోని కోణాలు 2:3:4 నిష్పత్తిలో కలవు అయిన ఆ త్రిభుజంలోని కనిష్ఠ కోణం విలువ ఎంత?
1) 40° 2) 60° 3) 80° 4)100°

212) ఒక త్రిభుజంలోని కోణాలు 2:3:4 నిష్పత్తిలో కలవు అయిన ఆ త్రిభుజంలోని గరిష్ఠ కోణం విలువ ఎంత?
1) 40° 2) 60° 3) 80° 4)100°

213) ఒక త్రిభుజంలోని కోణాలు 2:3:4 నిష్పత్తిలో కలవు అయిన ఆ త్రిభుజంలోని కనిష్ఠ గరిష్ఠ కోణాల మధ్య భేదం ఎంత?
1) 40° 2) 60° 3) 80° 4)20°

214) ఒక త్రిభుజంలోని రెండు కోణాల విలువలు 38°,102° అయితే మూడవ కోణం?
1) 40° 2) 50° 3) 60° 4) 30°

215) ఒక త్రిభుజంలోని రెండు కోణాల విలువలు 116°, 30° అయితే మూడవ కోణం?
1) 54° 2) 44° 3) 34° 4) 24°

216) ఒక త్రిభుజంలోని రెండు కోణాల విలువలు 40°, 80° అయితే మూడవ కోణం?
1) 40° 2) 50° 3) 60° 4) 30°

217) ఒక లంబకోణ త్రిభుజంలో ఒక అల్పకోణం 30° అయితే రెండవ అల్పకోణం?
1) 40° 2) 50° 3) 60° 4) 30°

218) ఒక లంబకోణ త్రిభుజంలో రెండు కోణాలు $(2x + 17)^0$, $(x+4)^0$ అయితే విలువ?
1) 13° 2) 23° 3) 27° 4)63°

219) లంబకోణ త్రిభుజం?
1) ఎల్లప్పుడూ ఒక అల్పకోణం మాత్రమే కలిగి వుండును
2) రెండు అల్పకోణాలను కలిగి వుండును
3) ఒక అధిక కోణం కలిగి వుండును
4) మూడు అల్పకోణాలు కలిగి వుండును

220) ఒక లంబకోణ త్రిభుజంలో రెండు అల్పకోణాలు 2 : 3 నిష్పత్తిలో కలవు. అయిన ఆ కోణాల విలువలు?
1) 36°,54° 2) 40°,50° 3) 54°,36° 4)15°,75°

221) ఒక త్రిభుజంలోని కోణాల నిష్పత్తి 1 : 4 : 5 అయితే ఆ త్రిభుజంలో కనిష్ఠ కోణం విలువ?
1) 18° 2) 72° 3) 90° 4) 60°

222) ఒక త్రిభుజంలోని కోణాల నిష్పత్తి 1 : 4 : 5 అయితే ఆ త్రిభుజంలో గరిష్ఠ కోణం విలువ?
1) 18° 2) 72° 3) 90° 4)60°

223) ఒక త్రిభుజంలోని కోణాల నిష్పత్తి 1 : 4 : 5 అయితే అది ...... త్రిభుజం?
1) అధికకోణ 2) లంబకోణ 3) సమబాహు 4) సమద్విబాహు

224) క్రింది పటంలో $DE \parallel BC$, $\angle A = 30^0$, $B = 50^0$ అయితే $x$ విలువ?




1) 100° 2) 50° 3) 70° 4)120°

225) క్రింది పటంలో $DE \| BC$, $\angle A = 30^0$, $\angle B = 50^0$ అయితే y విలువ?




1) 100° 2) 50° 3) 70° 4)120°

226) క్రింది పటంలో $DE \| BC$. $\angle A = 30^0$. $\angle B = 50^0$ అయితే z విలువ?




1) 100° 2) 50° 3) 70° 4)120°

227) క్రింది పటంలో $DE \| BC$, $\angle A = 30^0$, $\angle B = 50^0$ అయితే $x + z$ విలువ?




1) 200° 2) 180° 3) 125° 4)140°

228) క్రింది పటంలో $DE \| BC$, $\angle A = 30^0$, $\angle B = 50^0$ అయితే $x + y$ విలువ?




1) 100° 2) 150° 3) 70° 4)120°

229) క్రింది పటంలో $DE \| BC$, $\angle A = 30^0$, $\angle B = 50^0$ అయితే $y + z$ విలువ?




1) 100° 2) 150° 3) 70° 4)120°

230) పక్కపటంలో $\angle ABD = 3\angle DAB$ మరియు $\angle BDC = 960$ అయిన $\angle ABD$ = ?




1) 72° 2) 24° 3) 48° 4)32°

231) పక్క పటంలో మరియు అయిన?




1) 72° 2) 24° 3) 48° 4)32°

232) $\Delta PQR$ లో $\angle P = 2\angle Q$ మరియు $2\angle R = 3\angle Q$ , అయిన $\angle P = ?$

1) 80° 2) 40° 3) 60° 4)72°

233) $\Delta PQR$ లో $\angle P = 2\angle Q$ మరియు $2\angle R = 3\angle Q$, అయిన $\angle Q = ?$

1) 80° 2) 40° 3) 60° 4)72°

234) $\Delta PQR$ లో $\angle P = 2\angle Q$ మరియు $2\angle R = 3\angle Q$, అయిన $\angle R = ?$

1) 80° 2) 40° 3) 60° 4)72°

235) క్రింది పటము $\Delta PQR$ లో Q వద్ద లంబకోణ కలదు ML||RQ మరియు LMR = 130°, అయిన LPM = ?




1) 40° 2) 50° 3) 130° 4)40°

236) క్రింది పటము $\Delta PQR$ లో Q వద్ద లంబకోణం కలదు ML||RQ మరియు LMR = 130°, అయిన PML =?




1) 40° 2) 50° 3) 130° 4)40°

237) క్రింది పటము $\Delta PQR$ లో Q వద్ద లంబకోణం కలదు ML || RQ మరియు LMR = 130°, అయిన PRQ = ?




1) 40° 2) 50° 3) 130° 4) 40°

238) క్రింది ABCDE పటంలో $\angle 1 + \angle 2 + \angle 3 + \angle 4 + \angle 5$ విలువను కనుగొనుము?




1) 360° 2) 540° 3) 1020° 4)720°

239) క్రింది పటములో x మరియు y లను కనుగొనుము?




1) 135°,80° 2) 145°,70° 3) 120°,95° 4)150°,65°

240) ఒక త్రిభుజంలో బాహ్యకోణం 125° మరియు దీని అంతరాభిముఖ కోణాలు 2 : 3 నిష్పత్తిలో ఉన్న త్రిభుజంలోని కోణాలు?

1) 50°,65°,65° 2) 50°,45°,85°
3) 75°,35°,95° 4) 50°,75°,55°

241) క్రిందిపటంలో y విలువ కనుక్కోండి?




1) 33° 2) 82° 3) 115° 4) 49°

242) క్రిందిపటంలో x విలువ కనుక్కోండి?




1) 33° 2) 82° 3) 115° 4) 49°

243) క్రిందిపటంలో x + y విలువ కనుక్కోండి?




1) 33° 2) 82° 3) 115° 4) 49°

244) క్రిందిపటంలో y - x విలువ కనుక్కోండి?




1) 33° 2) 82° 3) 115° 4) 49°

245) క్రింది పటంలో $\angle BAD = 3\angle DBA$, అయిన $\angle CBD = ?$




1) 76° 2) 39° 3) 115° 4) 49°

246) క్రింది పటంలో $\angle BAD = 3\angle DBA$, అయిన $\angle DBC = ?$




1) 76° 2) 39° 3) 19° 4) 56°

247) క్రింది పటంలో $\angle BAD = 3\angle DRA$, అయిన $\angle ABC$ = ?



1) 76° 2) 39° 3) 19° 4) 56°

248) క్రింది పటములో $\angle A + \angle B + \angle C + \angle D + \angle E$ విలువను కనుగొనుము?



1) 360° 2) 180° 3) 270° 4) 120°

249) క్రిందిపటం $\Delta ABC$ లో $\angle ACD$ విలువను కనుక్కోండి?



1) 111° 2) 121° 3) 101° 4) 89°

250) క్రిందిపటంలో x విలువ ఎంత?



1) 115° 2) 35° 3) 105° 4) 45°

251) క్రిందిపటంలో y విలువ ఎంత?



1) 115° 2) 35° 3) 105° 4) 45°

252) క్రిందిపటంలో x + y విలువ ఎంత?



1) 115° 2) 35° 3) 150° 4) 45°

253) క్రిందిపటంలో x విలువ కనుక్కోండి?



1) 30° 2) 20° 3) 50° 4) 40°

254) క్రింది పటంలో x, y విలువలు కనుక్కోండి



1) 70°,40° 2) 60°,50° 3) 55°,55° 4)45°,65°

255) క్రిందిపటంలో x, y విలువలు కనుక్కోండి?



1) 50°,80° 2) 50°,100° 3) 100°,50° 4)80°,50°

256) క్రింది పటంలో x, y విలువలు కనుక్కోండి?



1) 30°,30° 2) 30°,150° 3) 150°,30° 4) 60°,120°

257) క్రిందిపటంలో x, y విలువలు కనుక్కోండి?



1) 70°,40° 2) 40°,70° 3) 110°,70° 4) 70°,110°

258) క్రిందిపటంలో x, y విలువలు కనుక్కోండి?



1) 60°,150° 2) 150°,60° 3) 70°,80° 4) 80°,70°

259) క్రిందిపటంలో x, y విలువలు కనుక్కోండి?



1) 50°,50° 2) 50°,130° 3) 130°,50° 4) 100°,40°

260) మూడు లేదా అంతకన్నా ఎక్కువ రేఖలు ఒకే బిందువు గుండా పోతూఉంటే ఆ బిందువును ఆ రేఖల యొక్క ........ బిందువు అంటారు?

1) మిళిత 2) అనుషక్త 3) ఖండన 4) పైవన్నీ

261) మూడు లేదా అంతకన్నా ఎక్కువ రేఖలకు ఉమ్మడి బిందువు ఒక్కటే అయితే ఆ బిందువును ఆ రేఖల యొక్క ........ బిందువు అంటారు.?

1) మిళిత 2) అనుషక్త 3) ఖండన 4) పైవన్నీ

262) మూడు లేదా అంతకన్నా ఎక్కువ రేఖలు ఒకేబిందువు గుండా పోతూఉంటే ఆ రేఖలను ....... రేఖలు అంటారు?

1) మిళిత 2) అనుషక్త 3) ఖండన 4) పైవన్నీ

263) ఒకే ఉమ్మడి బిందువు గుండా పోయే మూడు లేదా అంతకన్నా ఎక్కువ రేఖలను ..... రేఖలు అంటారు?

1) మిళిత 2) అనుషక్త 3) ఖండన 4) పైవన్నీ

264) ఏదైనా త్రిభుజంలో ఒక శీర్షము, ఆ శీర్షమునకు ఎదుటి భుజం యొక్క మధ్య బిందువును కలుపగా ఏర్పడే రేఖాఖండాన్ని ఆ త్రిభుజం యొక్క ........ అంటారు?

1) మధ్యగత రేఖ 2) ఉన్నతి
3) లంబ సమద్విఖండనరేఖ 4) కోణ సమద్విఖండన రేఖ

265) ఏదైనా త్రిభుజంలో గరిష్ఠంగా గీయగలిగే మధ్యగత రేఖల సంఖ్య?

1) 1 2) 3 3) 6 4) అనంతం

266) ఏదైనా త్రిభుజంలో మధ్యగత రేఖల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ....... అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) కేంద్రాభాసం 3) గరిమనాభి 4) పైవన్నీ

267) ఏదైనా త్రిభుజంలో మధ్యగత రేఖల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ....... అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

268) త్రిభుజంలో గురుత్వకేంద్రాన్ని ........ అనే అక్షరంతో సూచిస్తాం?

1) S 2) G 3) I 4) O

269) త్రిభుజంలో గురుత్వకేంద్రం, ఆ త్రిభుజం యొక్క మధ్యగత రేఖను శీర్షంవైపు నుండి ఏ నిష్పత్తిలో విభజిస్తుంది?

1) 1:2 2) 2:1 3) 1:3 4) 3:1

270) త్రిభుజంలో గురుత్వకేంద్రం, ఆ త్రిభుజం యొక్క మధ్యగత రేఖను భుజంవైపు నుండి ఏ నిష్పత్తిలో విభజిస్తుంది?

1) 1:2 2) 2:1 3) 1:3 4) 3:1

271) $\Delta ABC$లో D, E, F లు వరుసగా BC, CA, ABభుజాల మధ్య బిందువులు అయితే AG : GD = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

272) $\Delta ABC$లో D, E, Fలు వరుసగా BC, CA, ABభుజాల మధ్య బిందువులు అయితే AG : GD = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

273) $\Delta ABC$లో D, E, Fలు వరుసగా BC, CA, ABభుజాల మధ్య బిందువులు అయితే AD : AG = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

274) $\Delta ABC$లో D, E, F లు వరుసగా BC, CA, ABభుజాల మధ్య బిందువులు అయితే BE : GE =?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

275) $\Delta ABC$లో D, E, Fలు వరుసగా BC, CA, AB భుజాల మధ్య బిందువులు అయితే BE : GE = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

276) $\Delta ABC$లో D, E, F లు BC, CA, AB వరుసగా భుజాల మధ్య బిందువులు అయితే BE : BG = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

277) $\Delta ABC$లో D, E, Fలు BC, CA, ABవరుసగా భుజాల మధ్య బిందువులు అయితే CG : GF = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:2

278) $\Delta ABC$లో D, E, Fలు BC, CA, ABవరుసగా భుజాల మధ్య బిందువులు అయితే CF:GF = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4) 3:

279) $\Delta ABC$లో D, E, Fలు BC, CA, AB వరుసగా భుజాల మధ్య బిందువులు అయితే CF : CG = ?

1) 2:1 2) 1:2 3) 3:1 4)3:2

280) ఏదైనా త్రిభుజంలో శీర్షం నుండి, ఆ శీర్షానికి ఎదుటి భుజం మీదకు గీచిన లంబరేఖను ఆ త్రిభుజం యొక్క ........ అంటారు.?

1) మధ్యగత రేఖ 2) ఉన్నతి
3) లంబసమద్విఖండన రేఖ 4) కోణ సమద్విఖండన రేఖ

281) ఏదైనా త్రిభుజానికి గరిష్ఠంగా ఎన్ని ఉన్నతులు గీయవచ్చు?

1) 1 2) 3 3) 6 4) అనంతం

282) ఏదైనా త్రిభుజంలో ఉన్నతి భుజముతో చేసే కోణం?

1) 60° 2) 45° 3) 30° 4) 90°

283) ఏదైనా త్రిభుజంలోని ఉన్నతుల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ...... అంటారు?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4)అంతరకేంద్రం

284) త్రిభుజంలో లంబకేంద్రాన్ని ...... అనే అక్షరంతో సూచిస్తాం?

1) S 2) G 3) I 4) O

285) త్రిభుజంలో లంబకేంద్రాన్ని ....... అనే అక్షరంతో సూచిస్తాం?

1) S 2) G 3) I 4) H

286) ఏదైనా త్రిభుజంలోని ఉన్నతుల అనుషక్త బిందువును ఆ త్రిభుజం యొక్క...... అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4)అంతరకేంద్రం

287) లంబకోణత్రిభుజంలో లంకోణాన్ని కలిగివున్న శీర్షమును ఆ త్రిభుజం యొక్క ..... అనికూడా అంటారు?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4)అంతరకేంద్రం

288) ఏదైనా ఒకరేఖ మరొక రేఖను రెండు సమాన భాగాలుగా ఖండిస్తే ఆ ఖండించిన రేఖను ....... రేఖ అంటారు?

1) సమద్విఖండన 2) లంబసమద్విఖండన
3) కోణ సమద్విఖండన 4) తిర్యక్

289) ఏదైనా ఒకరేఖ మరొక రేఖను రెండు సమాన భాగాలుగా ఖండిస్తూ, ఆ రేఖతో 90o కోణం చేసిన ఆ ఖండించిన రేఖను ....... రేఖ అంటారు.?

1) సమద్విఖండన 2) లంబసమద్విఖండన
3) కోణ సమద్విఖండన 4) తిర్యక్

290) ఏదైనా త్రిభుజంలో భుజాల లంబసమద్విఖండన రేఖల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ........ అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4)అంతరకేంద్రం

291) ఏదైనా త్రిభుజంలో భుజాల లంబసమద్విఖండన రేఖల అనుషక్త బిందువును ఆ త్రిభుజం యొక్క ....... అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

292) ఏదైనా త్రిభుజంలో భుజాల లంబసమద్విఖండన రేఖల ఖండన బిందువును ఆ త్రిభుజం యొక్క ...... అంటారు.?

1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

293) త్రిభుజంలో పరికేంద్రాన్ని .........అనే అక్షరంతో సూచిస్తాం?
1) S 2) G 3) I 4) H

294) క్రిందివానిలో త్రిభుజ శీర్షాలనుండి సమాన దూరంలో ఉండునది?
1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

295) లంబకోణ త్రిభుజంలో కర్ణం మధ్యబిందువు ఆ త్రిభుజం యొక్క ...... ను సూచిస్తుంది?
1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

296) అల్ప (లఘు) కోణ త్రిభుజంలో పరికేంద్రం ఆ త్రిభుజానికి ....... గా ఉండును?
1) అంతరం 2) బాహ్యం 3) భుజాలపైన 4) శీర్షాలపైన

297) అధిక (గురు) కోణ త్రిభుజంలో పరికేంద్రం ఆ త్రిభుజానికి..........గా ఉండును?
1) అంతరం 2) బాహ్యం 3) భుజాలపైన 4) శీర్షాలపైన

298) క్రింది వానిలో సరికానిది గుర్తించండి?
1) ఏదైనా కోణాన్ని రెండు సమాన భాగాలుగా విభజించే రేఖ కోణ సమద్విఖండన రేఖ
2) అంతర కోణాన్ని రెండు సమాన భాగాలుగా విభజించేది అంతర కోణసమద్వి ఖండన రేఖ
3) బాహ్య కోణాన్ని రెండు సమాన భాగాలుగా విభజించేది బాహ్య కోణసమద్విఖండన రేఖ
4) సమబాహు త్రిభుజంలో S, G, I, H లు సరేఖీయాలు అవుతాయి

299) ఏదైనా త్రిభుజంలో అంతరకోణ సమద్విఖండన రేఖల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ........ అంటారు?
1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

300) అంతరకేంద్రాన్ని సాధారణంగా ...... అనే అక్షరంతో సూచిస్తారు?
1) 0 2) 0 3) 0 4) 0

301) ఈ క్రిందివానిలో త్రిభుజ భుజాలకు సమాన దూరంలో ఉండేది?
1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

302) అంతరకేంద్రము త్రిభుజం యొక్క ...... కు సమాన దూరంలో ఉండును?
1) శీర్షాల 2) భుజాల 3) కోణాల 4) ఏదీకాదు

303) ఏదైనా త్రిభుజంలో ఒక అంతరకోణ సమద్విఖండన రేఖ, మిగిలిన రెండు బాహ్యకోణ సమద్విఖండన రేఖల మిళిత బిందువును ఆ త్రిభుజం యొక్క ...... అంటారు?
1) బాహ్యకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) అంతరకేంద్రం

304) బాహ్యకేంద్రము త్రిభుజం యొక్క ..... కు సమాన దూరంలో ఉండును?
1) శీర్షాల 2) భుజాల 3) కోణాల 4) ఏదీకాదు

305) ఈ క్రిందివానిలో త్రిభుజ భుజాలకు సమాన దూరంలో ఉండేది?
1) గురుత్వకేంద్రం 2) లంబకేంద్రం 3) పరికేంద్రం 4) బాహ్యకేంద్రం

306) త్రిభుజమునకు ఎన్ని బాహ్యకేంద్రాలు ఉంటాయి?
1) 0 2) 1 3) 3 4) 6

307) క్రింది వానిలో త్రిభుజ బాహ్యకేంద్రాన్ని సూచించునది?
1) $I_1$ 2) $I_2$ 3) $I_3$ 4) పైవన్నీ

308) ఏదైనా త్రిభుజంలోని భుజాలన్నీ తాకుతూ గీయగలిగే వృత్తాల సంఖ్య?
1) 0 2) 1 3) 4 4) 3

309) ఏదైనా త్రిభుజంలోని భుజాలన్నీ తాకుతూ అంతరంగా గీయగలిగే వృత్తాల సంఖ్య?
1) 0 2) 1 3) 4 4) 3

310) ఏదైనా త్రిభుజంలోని భుజాలన్నీ తాకుతూ అంతరంగా గీయగలిగే వృత్తాల సంఖ్య?
1) 0 2) 1 3) 4 4) 3

311) ఈ క్రిందివానిలో సరికానిది గుర్తించండి?
1) త్రిభుజంలో మధ్యగత రేఖల అనుషక్త బిందువు గురుత్వకేంద్రం
2) త్రిభుజంలో ఉన్నతుల అనుషక్త బిందువు లంబకేంద్రం
3) త్రిభుజంలో భుజాల లంబసమద్విఖండనరేఖల అనుషక్త బిందువు పరికేంద్రం
4) త్రిభుజంలో అంతర, బాహ్యకేంద్రాలు శీర్షాలకు సమాన దూరంలో ఉండును

312) క్రిందివానిలో సరికానిది గుర్తించండి?
1) అల్ప (లఘు) కోణ త్రిభుజంలో పరికేంద్రం త్రిభుజ అంతరంలో ఉండును
2) అధిక (గురు) కోణ త్రిభుజంలో పరికేంద్రం త్రిభుజ బాహ్యంలో ఉండును
3) లంబకోణ త్రిభుజంలో పరికేంద్రం కర్ణం మధ్యబిందువు వద్ద ఉండదు
4) లంబకోణ త్రిభుజంలో లంబకేంద్రం, లంబకోణం కలిగిన శీర్షం వద్ద ఉండును

313) సమబాహు త్రిభుజంలో S, G, I, H లు?
1) సరేఖీయాలు 2) ఏకీభవిస్తాయి 3) చెప్పలేము 4) ఏదీకాదు

314) విషమబాహు త్రిభుజంలో S, G, H లు?
1) సరేఖీయాలు 2) ఏకీభవిస్తాయి 3) చెప్పలేము 4) ఏదీకాదు

315)


పై త్రిభుజంలో CD కోణ సమద్విఖండన రేఖ AC = 8cm, AD = 10cm, DB= 12cm అయితే BC =?
1) 6cm 2) 9cm 3) 9.6cm 4) 4.8cm

## త్రిభుజ వైశాల్యాలు

316) ఒక త్రిభుజం యొక్క భూమి b, ఎత్తు h అయితే ఆ త్రిభుజ వైశాల్యం?
1) bhచ.యూ 2) bh చ.యూ. 3) bhయూ. 4) bh యూ.

317) ఒక త్రిభుజం యొక్క భూమి 13 సెం.మీ., ఎత్తు 6 సెం.మీ.లు అయిన దాని వైశాల్యం (A)(చ.సెం.మీ.లలో)?
1) 65 2) 39 3) 52 4) 26

318) త్రిభుజం యొక్క భూమి (b) = 8 సెం.మీ. ఎత్తు (h) = 6 సెం.మీ. అయిన దాని వైశాల్యం (చ.సెం.లలో)?
1) 44 2) 14 3) 34 4) 24

319) త్రిభుజం యొక్క ప్రాతిపదిక 12 సెం.మీ., ఉన్నతి 10 సెం.మీ., అయితే దాని వైశాల్యం?
1) 120చ.సెం.మీ. 2) 120సెం.మీ. 3) 60చ.సెం.మీ. 4)60సెం.మీ.

320) ఒక త్రిభుజాకార ఆధారం 20 సెం.మీ. అనురూప ఉన్నతి 9.7సెం.మీ., అయితే దాని వైశాల్యం?
1) 194చ.సెం.మీ. 2) 194సెం.మీ. 3) 97చ.సెం.మీ. 4)94సెం.మీ.

321) త్రిభుజ వైశాల్యము 100 చ.సెం.మీ. త్రిభుజ భూమి 25 సెం.మీ. అయిన త్రిభుజ ఎత్తు?
1) 6 సెం.మీ. 2) 8సెం.మీ. 3) 10సెం.మీ. 4) 4సెం.మీ.

322) త్రిభుజము భూమి 16 సెం.మీ. ఎత్తు 9 సెం.మీ. అయిన దాని వైశాల్యం ....... చ.సెం.మీ. ?
1) 82చ.సె.మీ. 2) 86చ.సెం.మీ. 3) 70చ.సెం.మీ. 4)72చ.సెం.మీ

323) త్రిభుజ వైశాల్యం 48 చ.సెం.మీ. ఎత్తు 6 సెం.మీ. అయిన దాని భూమి .... సెం.మీ. ?
1) 17సెం.మీ. 2) 13సెం.మీ. 3) 11 సెం.మీ. 4) 16సెం.మీ.

324) ఒక త్రిభుజం యొక్క భూమి ఎత్తులు 5:2 నిష్పత్తిలో ఉండి వైశాల్యం 45 చ.సె.ంమీ. కలిగి ఉన్నది. అయితే దాని భూమి ఎంత?
1) 15సెం.మీ. 2) 6సెం.మీ. 3) 9సెం.మీ. 4) 7.5సెం.మీ

325) ఒక త్రిభుజం యొక్క భూమి, ఎత్తులు 5:2 నిష్పత్తిలో ఉండి వైశాల్యం 45 చ.సెం.మీ. కలిగి ఉన్నది. అయితే దాని ఎత్తు ఎంత?
1) 15సెం.మీ. 2) 6సెం.మీ. 3) 9సెం.మీ. 4) 7.5సెం.మీ.

326) ఒక త్రిభుజం ఎత్తు దాని భూమిలో 1/3వ వంతు దాని వైశాల్యం 96 చ.సెం.మీ. దాని భూమి?
1) 8సెం.మీ. 2) 24సెం.మీ. 3) 16సెం.మీ. 4) 14సెం.మీ.

162) కొంత మొత్తాన్ని 8% సాలీనా వడ్డీరేటుతో కొన్ని సంవత్సరాలకు బారువడ్డీతో పెట్టుబడి పెడితే అది రూ. 930 అయింది. అదే మొత్తాన్ని, అన్ని సంవత్సరాలకే 4% సాలీనా వడ్డీరేటుతో బారువడ్డీతో పెట్టుబడి పెడితే అది రూ. 840 అయితే, పెట్టుబడి పెట్టిన మొత్తం ఎంత?

1) రూ. 900 2) రూ.800 3) రూ.850 4) రూ.750

## Model - 14

163) ఒకడు తీసుకొన్న అప్పు R% బారువడ్డీ(S.I) రేటుతో T సంవత్సరాలకు రూ. P మొత్తంగా అవుతుంది. దీనిని పూర్తిగా చెల్లించాలంటే వార్షిక చెల్లింపు కిస్తీ ?

1) $\dfrac{100 \text{ x } R}{100xT + \dfrac{T(T-1)P}{2}}$ 2) $\dfrac{100 \text{ x } P}{100xT + \dfrac{T(T-1)R}{2}}$

3) $\dfrac{100 \text{ x } P}{100x \ \dfrac{T(T-1)R}{2}}$ 4) $\dfrac{100 \text{ x } P}{100xT + \dfrac{T(T-1)R}{2}}$

164) ఒకడు తీసుకొన్న అప్పు 5% S.I రేటుతో 4 సంవత్సరాలకు రూ. 6450 మొత్తంగా అవుతుంది. దీనిని పూర్తిగా చెల్లించాలంటే వార్షిక చెల్లింపు కిస్తీ : (రూ॥లలో)?

1) 1400 2) 1500 3) 1550 4) 1600

165) ఒకడు ఒక షాపులో రూ. 9000ల విలువ గల ఒక వస్తువును 5 సం.లు బారువడ్డీ ప్రకారం 10% తో అప్పుగా తీసుకొని దీనిని సమానమైన కిస్తీల రూపంలో (Instalements) చెల్లించాలం టే ప్రతి వార్షిక చెల్లింపు కిస్తీ (Instalments) విలువ?

1) 1100 2) 1450 3) 1500 4) 1300

166) ప్రతి సంవత్సరం వాయిదా చెల్లింపు పద్ధతిలో ఎంత సొమ్ము అప్పుగా తీసుకొన్నది 3 సంవత్సరాలలో 12% వడ్డీ రేటుతో మొత్తం రూ॥ 1092 గా తీరిపోతుంది?

1) రూ.352 2) రూ.347 3) రూ.381 4) రూ.325

## చక్రవడ్డీ

### Model - 1

167) రూ. 1,500లు మూడు సంవత్సరాల్లో 20% సాలీనా చక్రవడ్డీతో పెట్టుబడిపెడితే, (ప్రతి సంవత్సరానికి వడ్డీ తిరగరాస్తే మూడు సంవత్సరాల తరువాత ఎంత మొత్తం అవుతుంది.? (రూపాయల్లో)
1) 2592 2) 2400 3) 2678 4) 2540

168) రూ.3000, 10% వార్షికరేటుతో 2 సంవత్సరాలకు చక్రవడ్డీ ప్రకారం అయ్యే మొత్తం ఎంత?
1) రూ.3230 2) రూ.3530 3) రూ.3630 4) రూ.3830

169) రూ. 5,000లకు 12% శాతము వడ్డీ రేటు ప్రకారము, ప్రతి ఆరు నెలలకు వడ్డీ మొత్తానికి కలుపునట్లు ఒక సంవత్సరానికి చక్రవడ్డీని కనుగొనుము?
1) 612 2) 618 3) 5618 4) 530

170) ప్రతి సంవత్సరం వడ్డీ సమ్మేళనం చేస్తే రూ. 7500 పై 4% p.a.తో 2 సం॥లకు అయ్యే మొత్తం ఎంత?
1) రూ.612 2) రూ.8112 3) రూ.1852 4) రూ.1261

171) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 16,000 పైన సంవత్సరమునకు ఒక్కసారి లెక్కించు విధముగా 2 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥1600 2) రూ॥1640 3) రూ॥1200 4) రూ॥1750

172) ప్రతి సంవత్సరం వడ్డీ సమ్మేళనం చేస్తే రూ. 7500 పై 4% p.a. తో 2 సం॥లకు అయ్యే C.I. ఎంత?
1) రూ. 612 2) రూ.8112 3) రూ.1852 4) రూ.1261

173) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 12,000 పైన సంవత్సరమునకు ఒక్కసారి లెక్కించు విధముగా 2 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥ 1200 2) రూ॥1170 3) రూ॥1230 4) రూ॥1330

174) ప్రతి సంవత్సరం వడ్డీ కలిపే విధంగా, 15%p.a. రేటుతో 2 సం॥ల 4 నెలలకు రూ 8000 పై వచ్చే మొత్తం ఎంత?
1) రూ.11129 2) రూ.11159 3) రూ.11109 4) రూ.11119

175) ఒక బ్యాంకు 12% రేటున చక్రవడ్డీనిస్తున్నది. ఆ బ్యాంకు 6 నెలలకోసారి వడ్డీ లెక్కకట్టిన R విలువ ఎంత?
1) 12% 2) 6% 3) 9% 4) 12%

176) కొంత డబ్బుపై 5% రేటుతో 3 సం॥లకు అయ్యే S.I. రూ. 12.00 అయితే అదే రేటుతో, అదే డబ్బుపై అదే కాలానికి అయ్యే చక్రవడ్డీ ప్రకారం అయ్యే మొత్తం ఎంత?
1) రూ. 9461 2) రూ.9561 3) రూ.9261 4) రూ.9761

177) రూ. 25000 పై 3 సం॥లకు 12% p.a.తో వచ్చేC.I. ?
1) రూ. 9000.30 2) రూ. 9720
3) రూ.10123.20 4) ఏదీకాదు

178) త్రైమాసిక సమ్మేళనంతో రూ. 15,625 లపై 9 నెలలకు 16% p.a.తో అయ్యే C.I.?
1) రూ. 1851 2) రూ.1941 3) రూ.1951 4) రూ.1961

179) ఒక బ్యాంకు 18% రేటున చక్రవడ్డీని త్రైమాసిక వడ్డీనిస్తోంది. 1 సంవత్సర కాలానికి N విలువ ఎంత?
1) 1 2) 2 3) 3 4) 4

180) ప్రతి సంవత్సరం వడ్డీ కలిపే విధంగా, 15% p.a. రేటుతో 2 సం॥ల 4నెలలకు రూ. 800 పై C.I. ఎంత?
1) రూ.3218 2) రూ.3109 3) రూ.3852 4) రూ.2261

181) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 16,000 పైన సంవత్సరమునకు ఒక్కసారి లెక్కించు విధముగా 3 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత ?
1) రూ॥2400 2) రూ॥2422 3) రూ॥2502 4) రూ॥2522

182) త్రైమాసిక వడ్డీ సమ్మేళనంతో, 20% రేటుతో 9 మాసాలకు రూ. 16,000 పై అయ్యే మొత్తం ఎంత?
1) రూ.21522 2) రూ.14522 3) రూ.17322 4) రూ.18522

183) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 8,000 పైన సంవత్సరమునకు ఒక్కసారి లెక్కించు విధముగా 3 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥1170 2) రూ॥1350 3) రూ॥1275 4) రూ॥1261

184) ఆల్‌బర్ట్ బ్యాంకులో రూ.8000 డిపాజిట్ చేస్తే 2 సం॥లకు 5%p.a. రేటుతో పొందే C.I. తో మొత్తం, గడువు తీరిన తర్వాత ఎంత?
1) రూ.8600 2) రూ.8620 3) రూ.8820 4) రూ.8840

185) సంవత్సరానికొకసారి వడ్డీ కట్టు పద్ధతిన రూ. 5000 లపై 20% రేటుతో 2 సం॥లకు అయ్యే చక్రవడ్డీని కలుపుకొని మొత్తమెంత?
1) రూ.2200 2) రూ.7,000 3) రూ.7,200 4) రూ.7,800

186) అర్థ సంవత్సరానికి ఒకసారి వడ్డీ కలిపే విధంగా, 4%p.a. రేటుతో రూ. 10,000 పై 2 సం॥లకు అయ్యే C.I. ఎంత?
1) రూ.612 2) రూ.824.32 3) రూ.1852 4) రూ.1261

187) సంవత్సరమునకు 10% చొప్పున రూ॥ 8,000 పైన అర్థ సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 1 1/2 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత ?
1) రూ॥1293 2) రూ॥1434 3) రూ॥1521 4) రూ॥1261

188) త్రైమాసిక వడ్డీ సమ్మేళనంతో, 20% రేటుతో 9 మాసాలకు రూ. 16,000 పై అయ్యే C.I. ఎంత?
1) రూ. 2522 2) రూ.1452 3) రూ.7352 4) రూ.4522

189) సంవత్సరమునకు 20% చొప్పున రూ॥ 6000 పైన మూడు నెలలకు ఒకసారి లెక్కించు విధముగా 9 నెలలకు ఒకసారి లెక్కించు విధముగా 9 నెలలకు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥745.50 2) రూ॥947 3) రూ॥945.75 4) రూ॥950

190) కొంత డబ్బుపై 5% p.a.రేటుతో 3 సం॥లకు అయ్యే S.I. రూ. 12.00 అయితే అదే రేటుతో, అదే డబ్బుపై, అదే కాలానికి అయ్యే C.I. ఎంత ?(రూ॥లలో)
1) 2116 2) 1261 3) 2161 4) 1216

191) ఒక రైతు రూ. 800 ను 5% రేటుతో అప్పుతీసుకొన్నాడు. 2 సంవత్సరాల తర్వాత అసలుపై చెల్లించే చక్రవడ్డీ ఎంత?
1) రూ. 82 2) రూ.92 3) రూ.1820 4) రూ.1620

192) ఆల్‌బర్ట్ బ్యాంకులో రూ. 8000 డిపాజిట్ చేస్తే 2 సం॥లకు 5% p.a. రేటుతో పొందే చక్రవడ్డీ (C.I.) ఎంత?
1) రూ. 820 2) రూ.720 3) రూ.1820 4) రూ.1825

193) కొంత సొమ్ము 2 సంవత్సరాలలో 4% చక్రవడ్డీ రేటుతో రూ. 2028 అయిన ఆ సొమ్మెంత?
1) రూ.1875 2) రూ.1950 3) రూ.2010 4) రూ.1825

194) సంవతప్రక్సినిరఎమునకు 20% చొప్పున రూ॥ 12,000 పైన మూడు నెలలకు ఒక సారి లెక్కించు విధముగా 9 నెలలకు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥1981 2) రూ॥1981.50 3) రూ.1891.50 4) రూ.1189.50

195) సంవత్సరమునకు 10% చొప్పున రూ॥ 15,000 పైన సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 1/2 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥4095 2) రూ॥5075 3) రూ॥5000 4) రూ॥4057.50

196) రూ. 2000, 3 సంవత్సరాలకు వరుసగా 10%, 20% మరియు 25% రేటులతో చక్రవడ్డీ ప్రకారం ఎంత మొత్తమగును?
1) రూ. 2,800 2) రూ.3,000 3) రూ, 3,300 4) రూ.3,400

197) రూ. 5120, 6 1/4% చొప్పున 2 సంవత్సరాలకు ఒకసారి వడ్డీ తిరగగట్టిన 6 సంవత్సరాలకు అగు మొత్తమెంత?
1) రూ.5780 2) రూ.6240 3) రూ.7290 4) రూ.7560

198) అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ కలిపే విధంగా, 4% p.a.రేటుతో రూ. 10,000 పై 2 సం॥లకు అయ్యే మొత్తం ఎంత?
1) రూ. 10824.32 2) రూ. 10834.32
3) రూ. 10854.32 4) ఏదీకాదు

199) రూ. 5000, 2 వరుస సంవత్సరాలకు 5% మరియు 10% రేటుతో చక్రవడ్డీ ప్రకారం ఎంత మొత్తమగును?
1) రూ.5225 2) రూ.5550 3) రూ.5750 4) రూ.5775

200) సంవత్సరమునకు 16 2/3% చొప్పున రూ॥ 21,600 పైన సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 3 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥1200 2) రూ॥12555 3) రూ॥12700 4) రూ.12786

201) సంవత్సరమునకు 25% చొప్పున రూ॥ 5120 పైన అర్ధ సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 1 1/2 సం॥కు వచ్చు చక్రవడ్డీ ఎంత?
1) రూ॥ 1775 2) రూ॥2270 3) రూ॥2770 4) రూ॥2170

202) రూ. 2560, 6 నెలలకు 25% వార్షిక రేటుతో త్రైమాసిక వడ్డీనిచ్చు పద్ధతిలో ఎంత చక్రవడ్డీ నిచ్చును?
1) రూ.415 2) రూ.330 3) రూ.425 4) రూ.350

203) ఒక మొక్క 48 సెం.మీ. ఎత్తు పెరిగి ఉంది. దీని పెరుగుదల చూస్తే ప్రతి సంవత్సరం దాని ఎత్తుకు 1/4 వంతు ఎత్తు పెరుగుతూ ఉంది. 2 సంవత్సరముల తర్వాత ఆ మొక్క ఎంత ఎత్తు పెరిగి ఉంటుంది?
1) 52సెం.మీ. 2) 60 సెం.మీ. 3) 75 సెం.మీ. 4) 84 సెం.మీ.

204) చక్రవడ్డీ ప్రకారం రూ. 11,000 కు 5% రేటుతో 2 సం॥కు ఒకసారి వడ్డీ తిరుగగట్టిన 4 సం॥కు ఆగు వడ్డీ ఎంత?
1) రూ. 13310 2) రూ.2200 3) రూ.13200 4) రూ.2310

205) చక్రవడ్డీ ప్రకారం రూ. 6,400 కు 2.5% రేటుతో 18 నెలలకు ఒకసారి వడ్డీ తిరగగట్టిన 3 సం॥లకు అగు వడ్డీ ఎంత?
1) రూ.356 2) రూ.489 3) రూ.156 4) రూ.436

206) ప్రతి సంవత్సరానికి వడ్డీ కలిపే విధంగా, రూ. 1,000, 3 సంవత్సరాలలో మొత్తం రూ. 1331 అయితే, మొదటి రెండు సంవత్సరాలు వడ్డీరేటు 10% అయితే 3వ సంవత్సరం వడ్డీరేటు ఎంత?
1) 5% 2) 8% 3) 10% 4) 20%

207) 3 సం॥లలో 6 1/4%p.a. రేటుతో, ప్రతి సంవత్సరం వడ్డీ కలిపే పద్ధతిలో, మొత్తంగా వచ్చినది. రూ. 4913 అయితే అసలు?
1) రూ. 3096 2) రూ. 4076 3) రూ. 4085 4) రూ. 4096

208) 2 సం॥ల తరువాత 4% p.a.C.I.తో రూ. 169 మొత్తంగా అయ్యే డబ్బుకు ప్రస్తుత విలువ?
1) రూ.150.50 2) రూ.154.75 3) రూ.156.25 4) రూ.158

209) 20 శాతం చక్రవడ్డీతో కొంత పెట్టుబడి 3 సం॥లలో రూ. 8,640/- అయినచో మొదటి పెట్టుబడి ఎంత?
1) రూ.7500 2) రూ.5000 3) రూ.6000
4) రూ. 4500 5) రూ. 5500

**Model - 2**

210) రూ. 400, ఎంత చక్రవడ్డీ రేటుతో 2 సంవత్సరాల కాలానికి రూ. 484 అగును?
1) 10% 2) 20% 3) 25% 4) 30%

211) రూ. 800 లను చక్రవడ్డీ ప్రకారం అప్పుగా తీసుకొని సంవత్సరానికి ఒకసారి వడ్డీ సమ్మేళనం చేసే విధంగా 2 సంవత్సరాల తరువాత రూ. 882 చెల్లించి మొత్తం అప్పు తీరిస్తే ఆ అప్పు ఎంత వడ్డీరేటుతో తీసుకున్నారు?
1) 4% 2) 10% 3) 6% 4) 5%

**Model - 3**

212) రూ. 800 ఎంత రేటుతో 2 సంవత్సరాలకు రూ. 168 చక్రవడ్డీనిస్తుంది?
1) 8% 2) 10% 3) 12% 4) 15%

213) రూ. 10,000 ఎంత రేటుతో 2 సంవత్సరాలకు రూ. 1230 చక్రవడ్డీనిస్తుంది?
1) 3% 2) 4% 3) 6% 4) 8%

214) రూ. 2560 ఎంత చక్రవడ్డీ రేటుతో 2 సంవత్సరాలకు రూ. 2890 అగును?
1) 5 1/4% 2) 5 3/4% 3) 6 1/2% 4) 6 1/4%

215) ప్రతి సంవత్సరం వడ్డీ కలిపే విధంగా 2 సం॥లలో రూ. 500, రూ. 583.20 మొత్తంగా అయితే, వడ్డీ రేటెంత?
1) 6.5% 2) 5% 3) 8% 4) 4.9

216) రూ. 7680 ఎంత చక్రవడ్డీ రేటుతో 2 సంవత్సరాలకు రూ. 9720 అవుతుంది?
1) 6 1/2% 2) 9 1/2% 3) 12 1/2% 4) 15 1/2%

217) ప్రతి సంవత్సరానికి వడ్డీ కలిపే విధంగా, ఎంత వడ్డీ రేటుతో రూ. 1,000, 3 సంవత్సరాలలో మొత్తం రూ. 1331 అవుతుంది? (సం॥లలో)
1) 5% 2) 8% 3) 10% 4) 20%

218) రూ. 1200 పై 2 సం॥లలో రూ. 1348.32 C.I అయితే వడ్డీ రేటు సం॥నికి ఎంత?
1) 6% 2) 6.5% 3) 7% 4) 7.5%

219) రూ. 400, ఎంత చక్రవడ్డీ రేటుతో 2 సంవత్సరాల కాలానికి రూ. 625 అగును?
1) 10% 2) 15% 3) 20% 4) 25%

220) రూ. 1600, ఎంత చక్రవడ్డీ రేటుతో 2 సంవత్సరాల కాలానికి రూ. 1849 అగును?
1) 5% 2) 7.5% 3) 9% 4) 10.5%

221) శ్యామ్ రూ. 15,000 ఒక సంవత్సరం పాటు పెట్టుబడి పెట్టాడు. ప్రతి అర్ధ సంవత్సరానికి వడ్డీ కలిపే విధంగా 10% C.Iవడ్డీ రేటుతో సంవత్సరం చివర ఎంత అతడు పొందుతాడు?
1) రూ. 16,500 2) రూ. 16,525.50
3) రూ. 16,537.50 4) ఏదీకాదు

222) రూ. 625 ఏ వార్షిక రేటుతో 2 సంవత్సరాలకు చక్రవడ్డీ ప్రకారం రూ. 676 అగును?
1) 4% 2) 5% 3) 7.5% 4) 10%

223) రూ. 1200, ఏ వార్షిక రేటుతో 2 సంవత్సరాలకు చక్రవడ్డీ ప్రకారం రూ. 1323 అవుతుంది?
1) 3% 2) 4% 3) 5% 4) 6%

224) మూడు సంవత్సరాల క్రితం 960గా ఉన్న ఒక సంఘ సభ్యుల సంఖ్య 1875కి చేరింది. ఎంత వార్షిక రేటుతో ఇది సాధ్యమయింది?
1) 20% 2) 25% 3) 30% 4) 40%

225) చక్రవడ్డీ ప్రకారం రూ. 7500, ఎంత వార్షిక రేటుతో 9 నెలలకు ఒకసారి వడ్డీ తిరుగగట్టిన 1 1/2 సం॥కు రూ. 8427 అగును?
1) 6% 2) 3% 3) 12% 4) 15%

226) ప్రతి సంవత్సరం 8% చక్రవడ్డీ కలిపే విధంగా ఎన్ని సం॥లలో రూ. 500, రూ. 583.20 మొత్తంగా అవుతుంది?
1) 3 సం॥లు 2) 2 సం॥లు 3) 4 సం॥లు 4) 1.5సం॥లు

227) రూ. 800, 5% రేటుతో చక్రవడ్డీతో కలిపి మొత్తము రూ. 882 ఎన్ని సంవత్సరాలకగును?
1) 4 సం॥ 2) 3 సం॥ 3) 4 సం॥లు 4) 1 సం॥

228) ప్రతి సంవత్సరానికి వడ్డీ కలిపే విధంగా, 10% p.a. రేటుతో రూ. 1,000 ఎంతకాలంలో మొత్తం రూ. 1331 అవుతుంది? (సం॥లలో)
1) 4 2) 2 3) 5 4) 3

229) రూ. 30,000 పై 7%p.a. రేటుతోC.I. రూ. 4337 గా వస్తే సంవత్సరంలో పట్టిన కాలము?
1) 2 2) 2 1/2 3) 3 4) 4

230) అర్ధ సంవత్సరానికి వడ్డీ కలిపే విధంగా రూ. 800 అసలు 10% రేటుతో రూ. 925.10 మొత్తంగా ఎన్ని సం॥లకు అవుతుంది?

1) 1 1/3 2) 1 1/2 3) 2 1/3 4) 2 1/2

### Model - 5

231) చక్రవడ్డీ ప్రకారం కొంతసొమ్ము 3 సంవత్సరాలకు రెండింతలయిన, ఎన్ని సంవత్సరాలకు 4 రెట్లు అగును?

1) 6 సం॥ 2) 9 సం॥ 3) 12 సం॥ 4) 16 సం॥

232) చక్రవడ్డీ ప్రకారం కొంత సొమ్ము 4 1/2 సంవత్సరాలకు రెండింతలు కాగలిగిన 18 సంవత్సరాలకు ఎన్ని రెట్లు అగును?

1) 4 2) 8 3) 12 4) 16

233) చక్రవడ్డీ ప్రకారం కొంతసొమ్ము 5 సంవత్సరాలకు 3 రెట్లు అయిన ఎన్ని సంవత్సరాలకు 9 రెట్లగును?

1) 10 2) 15 3) 6 4) 12

234) చక్రవడ్డీ ప్రకారం కొంతసొమ్ము 8 సంవత్సరాలకు 9 రెట్లు అయిన 3 రెట్లు అగుటకు ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

1) 3 2) 4 3) 5 4) 2 1/2

235) చక్రవడ్డీ ప్రకారం, 6 సంవత్సరాలలో మొత్తం అసలుకు రెట్టింపు అయిన ఎంత కాలంలో మొత్తం అసలునకు 4 రెట్లు అవుతుంది?

1) 12 2) 15 3) 18 4) 24

236) కొంత అసలు చక్రవడ్డీతో 15 సం॥లలో రెట్టింపు అవుతుంది. ఎన్ని సంవత్సరాలలో అది 8 రెట్లు అవుతుంది?(సంవత్సరాలలో)

1) 30 2) 45 3) 40 4) 35

237) కొంత సొమ్మును చక్రవడ్డీకి ఇచ్చిన అది 5 సం॥లో రెట్టింపు అగును. అయిన అది ఎన్ని సంవత్సరములలో 128 రెట్లు అగును?

1) 25 సం॥ 2) 30 సం॥ 3) 35 సం॥ 4) 40 సం॥

238) కొంత సొమ్మును చక్రవడ్డీకి ఇచ్చిన అది 7 సం॥లో రెట్టింపు అగును. అయిన అది ఎన్ని సంవత్సరములలో 16 రెట్లు అగును?

1) 21సం॥ 2) 28 సం॥ 3) 30 సం॥ 4) 27.5సం॥

239) రూ. 12000 చక్రవడ్డీకి డిపాజిట్ చేస్తే, అది 5 ఏళ్ళలో రెట్టింపు అయింది. 20 సంవత్సరాల తరువాత అది అయ్యే మొత్తం ?(రూపాయలలో)

1) 96,000 2) 1,20,000 3) 1,24,000 4) 1,92,000

240) కొంత డబ్బు చక్రవడ్డీకి పెట్టగా అది 5 సం.లకు రెట్టింపు అయింది. అదే వడ్డీ రేటుతో 8 రెట్లు కావడానికి పట్టే కాలము?

1) 7years 2) 10years 3) 15years 4) 20years

241) చక్రవడ్డీకి పెట్టిన కొంత డబ్బు 4 సం.లలో 3 రెట్లు అయితే అదే వడ్డీ రేటుకు 27 రెట్లు కావడానికి పట్టేకాలము?

1) 8years 2) 12years 3) 24years 4) 36years

### Model - 6

242) R% వడ్డీ రేటుతో 2 సంవత్సరాల కాలంలో అసలు రూ.P పై వచ్చే బారువడ్డీ, చక్రవడ్డీల మధ్య భేదం అయితే వీటి మధ్య సంబంధం?

1) $\frac{D}{P} = (\frac{100}{R})^2$ 2) $\frac{D}{R} = (\frac{100}{P})^2$

3) $\frac{D}{P} = (\frac{100}{D})^2$ 4) $\frac{P}{D} = (\frac{100}{R})^2$

243) % వడ్డీ రేటుతో 3 సంవత్సరాల కాలంలో అసలు రూ. పై వచ్చే బారువడ్డీ, చక్రవడ్డీల మధ్య భేదం అయితే వీటి మధ్య సంబంధం?

1) $\frac{D}{P} = \frac{100^3}{R^2(300 + R)}$ 2) $\frac{D}{P} = \frac{100^3}{R^2(300 + R)}$

3) $\frac{P}{D} = \frac{100^3}{R^2(300 + R)}$ 4) $\frac{D}{P} = \frac{100^3}{R^2(300 + R)}$

244) రూ.400పై 2 సంవత్సరాలకు 5% రేటుతో అయ్యే చక్రవడ్డీ, బారువడ్డీల తేడా ఎంత?

1) రూ.1 2) రూ.1.50 3) రూ.2 4) రూ.3

245) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 8000 పైన సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో వచ్చు చక్రవడ్డీ మరియు బారువడ్డీల మధ్య తేడా ఎంత?

1) రూ॥ 10 2) రూ॥ 15 3) రూ॥ 20 4) రూ॥25

246) రూ. 625 పై 2 సంవత్సరాలకు 8% రేటుతో, చక్రవడ్డీ - బారువడ్డీల తేడా ఎంత?

1) రూ. 8 2) రూ. 16 3) రూ.12 4) రూ.4

247) సంవత్సరమునకు 12% చొప్పున రూ॥ 25000 పైన సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో వచ్చు బారువడ్డీల మధ్య తేడా ఎంత?

1) రూ॥264 2) రూ॥320 3) రూ॥360 4) రూ॥364

248) రూ. 200పై 2 సంవత్సరాలకు 15% రేటుతో వచ్చే చక్రవడ్డీ, బారువడ్డీల తేడా ఎంత?

1) రూ. 3 2) రూ.3.75 3) రూ.4.50 4) రూ.5.25

249) రూ. 8,000 ని సంవత్సరానికి 5% చొప్పున 3 సంవత్సరాలు కాలానికి బారువడ్డీ వడ్డీ మరియు చక్రవడ్డీల భేదమెంత?

1) రూ. 55 2) రూ.60 3) రూ. 61 4) రూ.600

250) రూ. 3125 లకు 2 సంవత్సరాలకు ఎంత వార్షిక రేటుతో చక్రవడ్డీమరియు బారువడ్డీల తేడా రూ. 45 అగును?

1) 6% 2) 8% 3) 9% 4) 12%

251) సంవత్సరమునకు 5% చొప్పున రూ॥ 12000 పైన సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 3 సం॥లో వచ్చు చక్రవడ్డీ మరియు బారువడ్డీల మధ్య తేడా ఎంత?

1) రూ॥ 95 2) రూ॥ 97 3) రూ॥ 93.75 4) రూ॥91.50

252) రూ. 1250, 2 సంవత్సరాలకు ఎంత వార్షిక రేటుతో చక్రవడ్డీ మరియు బారువడ్డీల వ్యత్యాసము రూ. 4.50 అగును?

1) 2% 2) 3% 3) 5% 4) 6%

253) రూ. 5,000, 2 సంవత్సరాలకు ఎంత వార్షిక రేటుతో చక్రవడ్డీ మరియు బారువడ్డీల వ్యత్యాసము రూ. 40.50 అగును?

1) 6% 2) 9% 3) 12% 4) 15%

254) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో సంవత్సరమునకు 10% చొప్పున వచ్చు చక్రవడ్డీ మరియు బారువడ్డీల మధ్య తేడా రూ॥ 85 అయిన ఆ అసలు ఎంత?

1) రూ॥7500 2) రూ॥ 7000 3) రూ॥ 8500 4) రూ॥9250

255) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో సంవత్సరమునకు 20% చొప్పున వచ్చు చక్రవడ్డీ మరియు బారువడ్డీల మధ్య తేడా రూ॥ 72 అయిన ఆ అసలు ఎంత?

1) రూ॥ 3600 2) రూ॥ 14400 3) రూ॥ 1800 4) పైవేవికావు

256) ఎంత సొమ్ముపై 5% రేటుతో 2 సం॥కు చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 5 అవుతుంది?

1) రూ॥ 500 2) రూ. 1000 3) రూ. 1500 4) రూ.2000

257) ఎంత సొమ్ముపై 10% రేటుతో 2 సం॥కు చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 2 అవుతుంది?

1) రూ. 100 2) రూ. 200 3) రూ.250 4) రూ. 300

258) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 3 సం॥లో సంవత్సరమునకు 10% చొప్పున వచ్చు చక్రవడ్డీ మరియు బారువడ్డీల మధ్య తేడా రూ॥186 అయిన ఆ అసలు ఎంత?

1) రూ॥18000 2) రూ॥12600 3) రూ॥6000 4) పైవేవికావు

259) ఎంత సొమ్ముపై 16% రేటుతో 2 సం॥కు చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 32 అగును?
1) రూ. 750 2) రూ. 1000 3) రూ. 1250 4) రూ. 1500

260) ఎంత సొమ్ముపై 6% రేటుతో 2 సం॥కు చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 18 అగును?
1) రూ.5,000 2) రూ.4,000 3) రూ.2,500 4) రూ.1000

261) అసలు రూ. 4500; 2 సం.లకు 5% వడ్డీ రేటు చొప్పున వడ్డీకి ఇచ్చిన, చక్రవడ్డీకి మరియు బారువడ్డీకి మధ్య గల తేడా ఎంత?
1) రూ. 11 2) రూ. 12 3) రూ. 11.25 4) రూ. ఏదీకాదు

262) ఎంత సొమ్ముపై 3 సం॥కు 10% తో చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 11 అగును?
1) రూ. 100 2) రూ. 1000 3) రూ. 10,000 4) రూ.1,00,000

263) ఎంత సొమ్ముపై 3 సం॥లకు 5% తో చక్రవడ్డీ, బారువడ్డీల తేడా రూ. 4.20 అగును?
1) రూ. 3.80 2) రూ. 4.20 3) రూ. 21.60 4) రూ.42

264) రూ. 625, 3 సం॥కు 8% రేటుతో చక్రవడ్డీ మరియు సాధారణ వడ్డీల మధ్య వ్యత్యాసము ఎంత?
1) రూ. 3.80 2) రూ. 4.20 3) రూ.21.60 4) రూ.42

265) రూ. 1, 25,000, 3 సం॥కు ఎంత రేటుతో చక్రవడ్డీ మరియు బారువడ్డీ తేడా రూ. 208 అగును?
1) 2% 2) 3% 3) 4% 4) 5%

266) కొంత అసలుపై 10% p.a.రేటుతో 2 సం॥లకు అయ్యే చక్రవడ్డీ, సరళవడ్డీల భేదము రూ. 631 అయితే అసలు ఎంత?
1) రూ. 63,100 2) రూ. 85000 3) రూ. 73500 4) ఏదీకాదు

267) రూ. 18,000పై 2 సం॥లో అయ్యే C.I., S.I.ల భేదము రూ. 405. సంవత్సరానికి వడ్డీ శాతము ఎంత?
1) 11% 2) 15% 3) 9% 4) 17%

268) రూ. 18,000 పై 2 సం॥లో 15% p.a. తో అయ్యే C.I., S.I.ల భేదము?
1) రూ. 495 2) రూ. 475 3) రూ. 405 4) రూ. 415

269) ఎంత సొమ్ముపై 15% p.a. తో 2 సంవత్సరాలలో బారువడ్డీ కన్నా చక్రవడ్డీ రూ. 405 అదనంగా అవుతుంది?
1) రూ. 19000 2) రూ. 18000 3) రూ. 21000 4) రూ.17500

270) రూ. 15,000 పై 2 సం॥లలో వచ్చే C.I., S.I.లలో భేదము రూ. 96 అయితే సంవత్సరానికి వడ్డీరేటు?
1) 8% 2) 10% 3) 12% 4) ఏదీకాదు

271) రూ. 15,000 లపై 2 సంవత్సరాలలో 8% వడ్డీరేటుతో వచ్చే బారువడ్డీ, చక్రవడ్డీల మధ్యభేదం ఎంత?
1) రూ. 82 2) రూ. 96 3) రూ. 58 4) రూ. 49

272) కొంత సొమ్ముపై రెండు సంవత్సరాలలో 8% వడ్డీరేటుతో బారువడ్డీకన్నా చక్రవడ్డీ రూ. 96 అదనంగా వచ్చినది అయితే అసలు ఎంత?
1) రూ. 14500 2) రూ. 12300 3) రూ.16700 4) రూ.15000

273) కొంత అసలుపై 2 సం॥లలో 4%p.a. రేటుతో అయ్యే C.I., S.I.ల భేదము Re. 1 రూ॥లలో అసలు?
1) 625 2) 6% 3) 4% 4) 3%

274) రూ. 625 పై 2 సం॥లలో ఎంత వడ్డీరేటుతో అయ్యే C.I., S.I.ల భేదము రూ. 1?
1) 2.7% 2) 6% 3) 4% 4) 3%

275) కొంత అసలుపై 2 సం॥లలో అయ్యే C.I. రూ. 832; అంతే అసలుపై అదే కాలానికి S.I. రూ. 800, 3 సం॥లకు C.I., S.I.ల భేదము?
1) రూ. 48 2) రూ. 66.56 3) రూ. 98.56 4) ఏదీకాదు

276) కొంత అసలుపై 2 సం॥లలో 10% p.a. తో అయ్యే S.I. కు, ప్రతి 6 మాసాలకు వడ్డీ కలిపే విధంగా అయ్యే C.I. కు వ్యత్యాసం రూ. 124.05, అసలు?
1) రూ.6000 2) రూ.8000 3) రూ.10,000 4) రూ.12,000

277) కొంత అసలుపై 2 సం.లలో 10% p.a. అయ్యే S.I. కు, ప్రతి సం.నికి వడ్డీ కలిపే విధంగా C.I. కు తేడా రూ. 16. అదే ప్రతి అర్థ సంవత్సరానికి వడ్డీ కలిపితే రెండు వడ్డీల తేడా?
1) రూ. 24.81 2) రూ.26.90 3) రూ.31.61 4) రూ.32.40

278) కొంత అసలుపై 2 సం.లకు అప్పు ఇస్తే వచ్చే S.I. రూ. 660; C.I. రూ. 696.30; రెండు సందర్భాలలో ఒకే వడ్డీరేటు ?
1) 10% 2) 10.5% 3) 12% 4) 11%

279) కొంత మొత్తంపై 15% సాలీనా వడ్డీ రేటుతో మూడు సంవత్సరాలకు చక్రవడ్డీ, బారు వడ్డీల తేడా రూ. 567 అయితే, రెండు సంవత్సరాలకు ఎంత తేడా ఉంటుంది?
1) రూ. 240 2) రూ. 180 3) రూ.300 4) రూ.360

**Model - 7**

280) కొంత సొమ్ముపైన 2 సం॥కు చక్రవడ్డీ ప్రకారం వచ్చే మొత్తం రూ॥ 2550 మరియు 3 సం॥నకు వచ్చు మొత్తం రూ॥ 2805 అయిన ఆ వడ్డీ శాతము ఎంత?
1) 15% 2) 20% 3) 16 2/3% 4) 10%

281) చక్రవడ్డీ పెట్టుబడి పెట్టిన దానిపై 3 సం॥లలో రూ. 800, 4 సం.లకు రూ. 840 వడ్డీ వచ్చింది. సంవత్సరానికి వడ్డీరేటు?
1) $2\frac{1}{2}$% 2) 4% 3) 5% 4) $6\frac{2}{3}$%

282) కొంత సొమ్ముపైన 2 సం॥కు చక్రవడ్డీ ప్రకారం వచ్చే మొత్తం రూ॥ 9680 మరియు 3 సం॥కు వచ్చు మొత్తం రూ॥ 10648 అయిన ఆ వడ్డీ శాతము ఎంత?
1) 5% 2) 8% 3) 7.5% 4) 10%

283) కొంత సొమ్ముపైన 2 సం॥కు చక్రవడ్డీ ప్రకారం వచ్చే మొత్తం రూ॥ 14520 మరియు 3 సం॥కు వచ్చు మొత్తం రూ॥ 15972 అయిన ఆ అసలు ఎంత?
1) రూ॥ 10000 2) రూ॥12000 3) రూ॥15000 4) పైవేవికావు

284) కొంత సొమ్ము చక్రవడ్డీ ప్రకారం అప్పుగా తీసుకుంటే 2 సంవత్సరాలలో రూ. 2809. మూడు సంవత్సరాలలో రూ. 2977.54 అయినది. అయితే వడ్డీ రేటు ఎంత?
1) 8% 2) 6% 3) 4% 4) 2.5%

285) కొంత సొమ్ము చక్రవడ్డీ ప్రకారం అప్పుగా తీసుకుంటే 2 సంవత్సరాలలో రూ. 2809, మూడు సంవత్సరాలలో రూ. 2977.54 అయినది. అయితే అసలు ఎంత?
1) రూ.2000 2) రూ.2200 3) రూ.2250 4) రూ. 2500

**Model - 8**

286) చక్రవడ్డీతో కొంత అసలు 3 సం॥లలో రూ. 6690, 6 సం॥లలో రూ. 10,035 మొత్తాలుగా అయితే, అసలు ఎంత?
1) రూ. 4460 2) రూ.4640 3) రూ.6044 4) రూ.6440

287) కొంత మొత్తము చక్రవడ్డీ పద్ధతిన 3 సంవత్సరాలకు రూ. 9261, రెండు సంవత్సరాలకు రూ. 8820 అయిన వడ్డీ రేటు ఎంత ?
1) 5% 2) 8% 3) 10% 4) 12%

288) కొంత మొత్తము చక్రవడ్డీ పద్ధతిన 2 సంవత్సరాలకు రూ. 3600, మూడు సంవత్సరాలకు రూ. 4320 అయిన అసలు ఎంత?
1) రూ.3200 2) రూ.3000 3) రూ.2800 4) రూ.2500

**Model - 9**

289) ఒక వ్యక్తి రూ. 2,550ని 4% సాలీనా వడ్డీ రేటుతో చక్రవడ్డీని తీసుకొని రెండు సంవత్సరాల్లో రెండు సమాన సాలీన వాయిదాల్లో చెల్లించెను. ఒక్కో సాలీన వాయిదాకు ఎంత మొత్తం చెల్లించెను? (రూపాయల్లో)
1) 1377 2) 1275 3) 1283 4) 1352

290) ఒక వ్యక్తి ఒక బ్యాంకు నుండి రూ. 5300 లను అప్పుగా తీసుకొని 12% చక్రవడ్డీతో రెండు సంవత్సరాలలో రెండు సమాన వాయిదాలలో (Instalments) చెల్లించే విధంగా నిర్ణయించు కుంటే ఒక్కొక్క వాయిదాకి ఎంత చొప్పున చెల్లించాలి?
1) రూ.3035 2) రూ.3020 3) రూ.3136 4) రూ.3156

291) కొంత సొమ్మును బ్యాంకు నుండి అప్పు తెచ్చుకొన్న రైతు సంవత్సరానికి వాయిదా రూ. 121 చొప్పున రెండు సంవత్సరాలు చెల్లించి అప్పు తీర్చాడు. బ్యాంకు చక్రవడ్డీ రేటు 10% అయిన అతడు బ్యాంకు నుండి తెచ్చుకొన్న సొమ్మెంత?
1) రూ. 221  2) రూ. 250  3) రూ.180  4) రూ.210

292) ఒక వ్యక్తి బ్యాంకు నుండి 25% రేటుతో కొంత సొమ్ము అప్పుగా తీసుకొన్నాడు. వార్షిక వాయిదా పద్ధతిన రూ. 2,250 చొప్పున 3 వాయిదాలు చెల్లించి అప్పు తీర్చిన అతడు బ్యాంకు నుండి పొందిన ఋణమెంత?
1) రూ.3500  2) రూ.3750  3) రూ.4020  4) రూ.4392

293) ఒక వ్యక్తి తను బ్యాంకు నుండి 12% వడ్డీతో తీసుకున్న మొత్తమును వార్షిక వాయిదా పద్ధతిలో సంవత్సరమునకు రూ. 784 చొప్పున రెండు సంవత్సరాలలో చెల్లించి అప్పు తీర్చిన బ్యాంకు నుండి అప్పు తీసుకున్నది ఎంత?
1) రూ. 1325  2) రూ.1440  3) రూ.1475  4) రూ. 1568

**Model - 10**

294) కొంత సొమ్ముపై 3 సంవత్సరాలకు 10% వడ్డీరేటుతో వచ్చిన చక్రవడ్డీ రూ. 993 అయితే అసలు ఎంత?
1) రూ.4500  2) రూ.3000  3) రూ.4000  4) రూ.3750

295) కొంత సొమ్ముపై 3 సంవత్సరాలకు 10% వడ్డీరేటుతో వచ్చిన చక్రవడ్డీ రూ. 993 అయితే అదే సొమ్ముపై అంతే కాలానికి అదే వడ్డీరేటుతో అయ్యే సాధారణ వడ్డీ ఎంత?
1) రూ. 850  2) రూ. 920  3) రూ.900  4) రూ.872

296) ఒక రైతు ఒక ప్రైవేటు బ్యాంకు నుండి కొంత సొమ్ము అప్పుగా తీసుకొని 12% తో 2 సంవత్సరముల తరువాత రూ. 1590 చక్రవడ్డీ చెల్లించాడు. అయితే అదే సొమ్ముపై అంతే కాలానికి అదే వడ్డీరేటుతో అయ్యే బారువడ్డీ ఎంత?
1) రూ.1250  2) రూ.1275  3) రూ.1500  4) రూ.1520

**Model - 11**

297) కొంత సొమ్ముపై 2 సంవత్సరాలకు $r$% వడ్డీరేటుతో వచ్చే చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య నిష్పత్తి ఎంత?
1) 200 - r : 200  2) 200 : 200 - r
3) 200 : 200 + r  4) 200 + r : 200

298) కొంత సొమ్ముపై సంవత్సరానికి 4% వడ్డీరేటుతో 2 సంవత్సరాలలో వచ్చే చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య నిష్పత్తి కనుక్కోండి?
1) 50 : 51  2) 51 :50  3) 25 : 26  4) కనుగొనలేము

299) కొంత సొమ్ముపై సంవత్సరానికి 5% వడ్డీరేటుతో 2 సంవత్సరాలలో వచ్చే చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య నిష్పత్తి కనుక్కోండి?
1) 41 : 40  2) 40 : 41  3) 20 : 21  4) కనుగొనలేము

300) ఒక రైతు ఒక వడ్డీవ్యాపారస్తుని వద్ద నుంచి 8% వడ్డీరేటుతో కొంత ధనం బారువడ్డీ ప్రకారం అప్పుగా తీసుకొని, అంతే సొమ్ము అదే వడ్డీరేటుతో చక్రవడ్డీ ప్రకారం కూడా అప్పుగా తీసుకొని, రెండు రకాల అప్పులను 2 సంవత్సరాల తరువాత చెల్లించాడు. అయితే అతను చెల్లించిన చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య నిష్పత్తి?
1) 25 : 26  2) 26 : 25  3) 36 : 35  4) కనుగొనలేము

301) $A, B$లు ఒక్కొక్కరు వరుసగా బారువడ్డీ, చక్రవడ్డీలలో ఒక బ్యాంకు నుండి 10% వడ్డీరేటుతో కొంత సొమ్ము అప్పుగా తీసుకొని 2 సంవత్సరముల తరువాత తిరిగి చెల్లించారు. అయితే వారు చెల్లించిన వడ్డీల మధ్య నిష్పత్తి కనుగొనండి?
1) 20 : 21  2) 21 : 20  3) 10 : 11  4) కనుగొనలేము

**Model - 12**

302) కొంత అసలుపై 2 సంవత్సరాలలో వచ్చిన చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య భేదం రూ. 60 బారువడ్డీ రూ. 1440 అయితే వడ్డీ రేటు ఎంత?
1) $6\frac{1}{4}$%  2) $8\frac{1}{3}$%  3) $14\frac{2}{7}$%  4) $16\frac{2}{3}$%

303) ఒక వ్యక్తి ఒక బ్యాంకు నుండి కొంత డబ్బు అప్పుగా తీసుకొని చక్రవడ్డీ ప్రకారం రెండు సంవత్సరాలలో రూ. 315 వడ్డీ చెల్లించాడు. అదే బారువడ్డీతో అయితే చెల్లించాల్సి వడ్డీ రూ. 300 మాత్రమే అయితే, అప్పు ఎంత వడ్డీరేటుతో తీసుకున్నాడు?
1) 8%  2) 5%  3) 10%  4) 7%

304) కొంత సొమ్ము పై 2 సంవత్సరాలకు బారువడ్డీ రూ. 1600 అయితే చక్రవడ్డీ రూ. 1700 అగును, అప్పుడు ఆ సొమ్మెంత?
1) రూ. 6400  2) రూ. 6000  3) రూ. 5600  4) రూ.4800

305) కొంత సొమ్ముపై 2 సంవత్సరాలకు సాధారణ వడ్డీ రూ. 1000, అదే చక్రవడ్డీ రూ. 1020 అయిన అసలెంత?
1) రూ.10000  2) రూ.12500  3) రూ. 15000  4) రూ.20000

306) కొంత సొమ్ముపై 2 సంవత్సరాలకు అయ్యే బారువడ్డీ మరియు చక్రవడ్డీలు వరుసగా రూ. 40 మరియు రూ. 41 అయిన అసలు ఎంత?
1) రూ.200  2) రూ.250  3) రూ.350  4) రూ.400

307) కొంత సొమ్ముపైన 2 సం॥కు వచ్చు చక్రవడ్డీ రూ॥ 1449 మరియు బారువడ్డీ రూ॥ 1440 అయిన వడ్డీరేటు, అసలు వరుసగా?
1) 10%  2) 5%  3) 7%  4) 6%

308) కొంత సొమ్ముపైన 2 సం॥కు వచ్చు చక్రవడ్డీ రూ॥ 1449 మరియు బారువడ్డీ రూ॥ 1440 అయిన వడ్డీరేటు  అసలు వరుసగా?
1) $\frac{5}{4}$ %, రూ॥ 5760  2) $\frac{5}{4}$ %, రూ॥ 5670
3) $\frac{3}{4}$ %, రూ॥ 5760  4) $\frac{5}{3}$ %, రూ॥ 5760

**Model - 13**

309) కొంత అసలుపై సంవత్సరానికి 10% తో 2 సంవత్సరాలలో రూ. 420 చక్రవడ్డీ వచ్చినది. అంతే అసలుపై అదే వడ్డీరేటుతో అంతే కాలానికి వచ్చే బారువడ్డీ?
1) రూ. 380  2) రూ.315  3) రూ. 402  4) రూ.400

310) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో సంవత్సరమునకు 10% చొప్పున కొంత మొత్తముపై వచ్చే చక్రవడ్డీ రూ॥ 1890 అయిన బారువడ్డీ ఎంత?
1) రూ॥1750  2) రూ॥1725  3) రూ॥1800  4) రూ॥1845

311) కొంత అసలుపై 2 సం॥లకు 12 1/2% రేటుతో రూ. 510 అయితే, అదే అసలుపై అదే కాలానికి అదే రేటుతో అయ్యే?
1) రూ॥ 400  2) రూ॥ 450  3) రూ॥ 460  4) రూ॥ 480

312) కొంత అసలుపై సంవత్సరానికి  5% వడ్డీరేటుతో 2 సంవత్సరాలకు వచ్చిన సరళ వడ్డీ రూ. 120 అయితే అంతే అసలుపై అదే వడ్డీరేటుతో అంతే కాలానికి వచ్చే చక్ర వడ్డీ?
1) రూ. 125  2) రూ. 132  3) రూ. 123  4) రూ. 156

313) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో సంవత్సరమునకు 15% చొప్పున కొంత మొత్తముపై వచ్చు చక్రవడ్డీ రూ॥ 1720 అయిన బారువడ్డీ ఎంత ?
1) రూ॥ 1400  2) రూ॥1600  3) రూ॥1750  4) రూ॥ 1800

314) సంవత్సరమునకు ఒకసారి లెక్కించు విధముగా 2 సం॥లో సంవత్సరమునకు 5% చొప్పున కొంత మొత్తముపై వచ్చు చక్రవడ్డీ రూ॥ 820 అయిన బారువడ్డీ ఎంత?
1) రూ॥ 750  2) రూ॥ 760  3) రూ॥ 800  4) రూ॥ 840

315) కొంత అసలు సంవత్సరానికి కొంత వడ్డీరేటుతో 3 సంవత్సరాలలో చక్రవడ్డీ ప్రకారం రూ. 625 అయినది, మరియు అదే సొమ్ము 5 సంవత్సరాలలో రూ. 784 అయినది. అయితే వడ్డీరేటు కనుక్కోండి?
1) 8%  2) 10%  3) 6%  4) 12%

316) కొంత సొమ్ము చక్రవడ్డీకి అప్పుగా తెస్తే 2 సంవత్సరాల అనంతరం రూ. 8000 చెల్లించాలి. మరో 3 సంవత్సరాల తరువాత అయితే రూ. 9261 చెల్లించాలి. అయితే ఆ సొమ్ము ఎంత శాతం వడ్డీకి అప్పుగా తీసుకున్నారు?
1) 4%  2) 8%  3) 5%  4) 6%

## Practice Bits

317) ఒక వ్యాపారి నెలకు రూ. 1 కి 3 పైసలు వడ్డీ తీసుకొంటాడు. రెండవ వ్యాపారి నెలకు రూ. 100కి రూ. 2 వడ్డీ తీసుకొంటాడు. ఈ రెండింటిలో అధిక వడ్డీ రేటు ఎవరిది?
1) మొదటి వ్యాపారి  2) రెండవ వ్యాపారి
3) ఇద్దరి వడ్డీ రేటు సమానం  4) ఏదీకాదు

318) ఒక వ్యాపారి కొంతసొమ్మును 2 సంవత్సరాలకు ఏ వడ్డీ రేటుకు ఇస్తాడో, అదనంగా 1% రేటు పెంచి ఇచ్చిన రూ. 24 అదనంగా వచ్చి ఉండేది అయిన అతడు అప్పు ఇచ్చిన సొమ్మెంత?
1) రూ. 1200  2) రూ. 1000  3) రూ.800  4) రూ.2400

319) రెండు సంత్సరాలనుంచి బియ్యం ధర 20% వార్షిక రేటుతో పెరిగి రూ. 36 అయిన 2 సంవత్సరాల క్రితం బియ్యం ధర ఎంత?
1) రూ. 16  2) రూ. 22  3) రూ.25  4) రూ.32

320) రెండు వారాలనుండి టమోట ధర వారానికి 10% పెరిగి 20 కి.గ్రా. ధర రూ. 121 అయిన రెండు వారాల క్రితం 1 కి.గ్రా. టమోటా ధర ఎంత ఉండింది?
1) రూ. 6.25  2) రూ. 6  3) రూ. 5.50  4) రూ. 5

321) కొంత సొమ్మును చక్రవడ్డీ ప్రకారం అప్పుగా ఇచ్చిన అది 2 సం॥ల కాలంలో 4 రెట్లు అగుటకు వడ్డీ రేటు ఎంత వుండాలి?
1) 50%  2) 100%  3) 150%  4) 25%

322) కొంత సొమ్ముపై 2 సంవత్సరములకు చక్రవడ్డీ ప్రకారం అయ్యే మొత్తం రూ. 121. అదే సొమ్ముపై అంతే కాలానికి బారువడ్డీ ప్రకారం అయ్యే మొత్తం రూ. 120 అయిన 3 సంవత్సరాలకు అంతే సొమ్ముపై చక్రవడ్డీ, బారువడ్డీల తేడా ఎంత?
1) రూ. 1  2) రూ. 2.50  3) రూ. 3.01  4) రూ. 4.25

323) కొంత సొమ్ము 2 సంవత్సరాలకు 4% రేటుతో సాధారణ వడ్డీ రూ. 80 అయిన అదే సొమ్ము అంతే కాలానికి ఆ రేటుతోనే వచ్చే చక్రవడ్డీ ఎంత?
1) రూ. 80-60  2) రూ. 81-20  3) రూ. 81-60  4) రూ. 82-20

324) కొంత సొమ్ము 2 సంవత్సరాలకు 5% రేటుతో వచ్చే బారువడ్డీ రూ. 50 అయిన చక్రవడ్డీ ఎంత?
1) రూ. 52.25  2) రూ. 51.75  3) రూ. 51.25  4) రూ. 49.75

325) బారువడ్డీ ప్రకారం 6 సంవత్సరాలలో మొత్తం అసలుకు రెట్టింపు అయిన ఎంత కాలంలో మొత్తం అసలునకు 3 రెట్లు అవుతుంది?
1) 9  2) 12  3) 15  4) 18

326) సంవత్సరమునకు 20% చొప్పున కొంత సొమ్మును చక్రవడ్డీకి ఇచ్చిన అది రెట్టింపు అగుటకు ఎన్ని నిండు సంవత్సరములు పట్టును?
1) 5  2) 4  3) 3  4) పైవేవికావు

327) ఆడమ్ కొంత డబ్బు అప్పు తీసుకొని, మొదటి 2 సం॥ కాలానికి 6% p.a. వంతున, తరువాత 3 సం॥ కాలానికి సం॥నికి 6% రేటుతోను, 5 సం॥ తరువాత ఎంత కాలమైనా 14% p.a. వడ్డీ చెల్లించడానికి ఒప్పుకున్నాడు. 9 సం॥ చివర అతడు మొత్తం రూ॥ 11,400 వడ్డీ చెల్లించాడు. అతడు అప్పు తీసుకొన్న అసలు ఎంత?
1) రూ. 12,000  2) రూ. 10,500  3) రూ.11,000  4) రూ.13,500

328) 3 సం.లలో కొంత రేటు S.I. తో రూ॥ 800 అసలు రూ॥ 956 మొత్తం అవుతుంది. వడ్డీ రేటు 4% పెంచితే, 3 సం॥లలో రూ. 800 అసలు ఎంత మొత్తం అవుతుంది?
1) రూ. 1020.80  2) రూ.1025  3) రూ. 1052  4) ఏదీకాదు

329) కొంత అసలు 7 సం.లలో రూ. 1750 S.I. రాబట్టుతున్నది. వడ్డీరేటు 2%ఎక్కువైతే, ఎంత ఎక్కువ వడ్డీ రాబట్టేది?
1) రూ. 35  2) రూ. 245  3) రూ. 350  4) Cannotbedetermined

330) కొంత సొమ్ము పెట్టుబడిపెడితే 5% p.a S.I. తో 4 ఏండ్లలో రూ. 504 మొత్తంగా పెరిగింది. అదే సొమ్ము 10%S.I.రేటుతో 2 సం.లలో అయ్యే మొత్తం?
1) రూ. 420  2) రూ. 450  3) రూ. 525  4) రూ. 550

331) నితిన్ కొంత అసలు, మొదటి 3 సం.లకు 6%p.a. వడ్డీరేటుతోను, తరువాతి 5 సం.లకు 9%p.a. రేటుతోను, 8 సం. తరువాత ఎంత కాలమైనా 13%p.a. రేటుతోను అప్పుతీసుకొని 11 సం.ల తరువాత రూ. 8160 మొత్తంగా S.I. తో అప్పుతీర్చాడు. ముందు అప్పు తీసుకొన్న అసలు?
1) రూ. 8000  2) రూ. 10,000  3) రూ. 12,000  4) ఏదీకాదు

332) కొంత డబ్బుపై 10 సం. కాలానికి S.I. రూ. 600. 3 సం.ల తరువాత అసలును 3 రెట్లు చేస్తే, 10వ సంవత్సరం చివర అతనికి వచ్చే మొత్తం వడ్డీ?
1) రూ. 600  2) రూ. 900  3) రూ. 1200  4) రూ. 1500

333) కార్లపై అప్పులిచ్చే వ్యాపారి, సరళవడ్డీ వసూలు చేస్తానని మభ్యపెట్టి ప్రతి 6 నెలలకు అయ్యే వడ్డీని అసలుకు కలుపుతాడు 10% రేటులో అతడు వడ్డీ చార్జి చేస్తే, అతనికి సార్థకంగా (effective) వచ్చే వడ్డీ రేటు?
1) 10%  2) 10.25%  3) 10.5%  4) ఏదీకాదు

334) p.a. కు ఏ రేటుతో S.I. 10 సం.లలో అసలులో 2/5 వంతు?
1) 4%  2) 6 2/3%  3) 6%  4) 6 2/3%

335) A, రూ. 2500 B కి, కొంత సొమ్ము C కొ ఒకే రేటు 7% సరళ వడ్డీరేటుతో అప్పు ఇచ్చాడు. 4 సంవత్సరాల తరువాత B, C ల నుంచి ఇద్దరికి కలిపి రూ॥ 1120 వడ్డీ తీసుకొన్నాడు. C కి ఇచ్చిన అప్పు?
1) రూ. 700  2) రూ. 1500  3) రూ. 4000  4) రూ. 6500

336) ఒకడు కొంత డబ్బు 6%pa. S.I. రేటుతోను, మరికొంత డబ్బు 7%p.a. S.I. రేటుతోను పెట్టుబడి పెట్టారు. 2 సంవత్సరాల తరువాత అతడికి వచ్చిన మొత్తం వడ్డీ రూ॥ 354. మొదటి సొమ్ములో $\frac{1}{4}$ వంతు, రెండవ అసలులో $\frac{1}{5}$ వంతుకు సమానమైతే మొత్తం పెట్టుబడి పెట్టినది?
1) రూ. 2600  2) రూ. 2700  3) రూ. 2880  4) రూ. 2900

337) A నుంచి B కొంత సొమ్ము 3 సంవత్సరాలకుగాను 12%p.a S.I. కు అప్పు తీసుకొని, ఆ డబ్బుతో తన దగ్గర ఉన్న మరికొంత డబ్బు కలిపి 14%p.a. కు, అంతే కాలానికి అప్పు ఇచ్చాడు. మొత్తం వ్యవహారంలో అతడికి రూ. 93.50 లాభిస్తే, తన వద్దనున్న ఎంత డబ్బు కలిపాడు?
1) రూ. 35  2) రూ. 55  3) రూ. 80  4) రూ. 105

338) ఒకడు రూ. 500, 3%p.a. S.I. తోను, రూ. 600, 4 $\frac{1}{2}$%p.a. S.I. తోను అప్పు తీసుకొని మొత్తం మీద వడ్డీ, రూ. 126 అయినప్పుడు మొత్తం సొమ్ము తిరిగి ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. అప్పుగా తీసుకొని డబ్బు ఎన్ని సంవత్సరాలకు తిరిగి ఇచ్చాడు?
1) 2  2) 3  3) 4  4) 5

339) A రూ. 5000 2 సంవత్సరాల కాలానికి B కి, రూ. 3000 4 సంవత్సరాల కాలానికి C కి ఒకే S.I.రేటుతో అప్పు ఇచ్చాడు. వారిద్దరూ A కి చెల్లించిన మొత్తం వడ్డీ రూ. 2,200 అయితే సం.నికి వడ్డీ రేటు?
1) 5%  2) 7%  3) 7 $\frac{1}{8}$ %  4) 10%

340) ఒకడు రూ. 725 సంవత్సరారంభంలో ఒక S.I.రేటుతో అప్పుగాను, 8 మాసాల తరువాత రూ. 362.50 ను రెట్టింపు S.I.రేటుతో అప్పు ఇచ్చాడు. సంవత్సరం చివర అతనికి రూ. 33.50 వడ్డీ మొత్తం రెండు అప్పుల మీద కలిపి వచ్చింది మొదట వడ్డీ రేటు?
1) 3.6%  2) 4.5%  3) 5%  4) 3.46%

341) రూ. 1500 మీద విభిన్న వ్యక్తుల నుంచి 3 సంవత్సరాల తరువాత వచ్చిన S.I. లలో వ్యత్యాసం రూ. 13.50 వారిద్దరికి అప్పు ఇచ్చిన వడ్డీరేటులో తేడా?
1) 0.1% 2) 0.2% 3) 0.3% 4) 0.4%

342) పీటర్ 10% p.a.చొ॥న రూ. 12,000 మరికొంత డబ్బు రూ. 20% p.a.రేటున S.I.కి పెట్టుబడి పెడితే, మొత్తం పెట్టుబడి మీద 14%p.a. రేటుతో S.I. గిట్టుబాటు అయింది. అతని మొత్తం పెట్టుబడి?
1) రూ. 20,000 2) రూ. 22,000 3) రూ. 24,000 4) రూ. 25,000

343) రెండు బ్యాంకులు A, B ఇచ్చే S.I. రేటులు 5 : 4 ఒకడు తన పెట్టుబడిని రెండు బ్యాంకులలో నూ అర్థ సంవత్సరానికి సమానంగా S.I. వచ్చేటట్లుగా ఏ నిష్పత్తిలో చేయాలి ?
1) 2 : 5 2) 4 : 5 3) 5 : 2 4) 5 : 4

344) రూ. 10 అప్పుగా ఇచ్చినది 1 రూ. చొప్పున నెలకు Instalments లో తిరిగి ఇస్తే, గిట్టుబాటు అయిన రేటు?
1) $9\frac{1}{11}$% 2) 10% 3) 11% 4) $21\frac{9}{11}$%

345) 5% S.I. కు ఒకడు రూ. 200 అప్పు తీసుకొని, 1 సంవత్సరం తరువాత రూ. 100 జమ కట్టాడు. 2 సంవత్సరాల అనంతరం అతని అప్పు మొత్తం తీరిపోవడానికి చెల్లించ వలసినది?
1) రూ. 105 2) రూ. 110 3) రూ. 115 4) రూ. 115.50

346) రూ. 20,000 ఖరీదైన టి.వి.ని ఒకడు రూ. 1000చొప్పున 20 వాయిదాలలో డబ్బు కట్టే పద్ధతిలో తీసుకొన్నాడు. S.I.రేటు 6% మొదటి వాయిదా చెల్లింపు కొన్నప్పుడే చేసే ఒప్పందంతో, అతని అసలు, వడ్డీ మొత్తం తీరిపోవడానికి కట్టవలసిన ఆఖరి Installment విలువ?
1) రూ. 1050 2) రూ. 2050 3) రూ. 3000 4) రూ. 19000

347) కొంత డబ్బుపై S.I.రేటు 2% ఎక్కువైతే వచ్చే వడ్డీ రూ. 108 ఎక్కువ అవుతుంది. కాల పరిమితిని 2 సం॥లు పొడిగిస్తే అదే డబ్బుపై వడ్డీ రూ. 180 ఎక్కువ అవుతుంది అసలు?
1) రూ. 1800 2) రూ. 3600 3) రూ. 5400 4) Data inadequte

348) ఒకడు రూ. 1,00,000 రెండు రకాల షేర్లలో పెట్టుబడి పెట్టాడు. మొదటిది 9%, రెండవది 11% రాబడి ఇస్తాయి. ఒక సంవత్సరం తరువాత అతనికి వచ్చిన రాబడి పెట్టుబడిలో 9 3/4% గా ఉంటే ఒక్కొక్క షేర్‌లో పెట్టుబడులు?
1) రూ. 52,500; రూ. 47,500 2) రూ. 62,500; రూ. 37,500
3) రూ. 72, 500; రూ. 27,500 4) రూ. 82,500; రూ. 17,500

349) 5% p.a.S.I.రేటుకు 2, 3, 4 సంవత్సరాలలో వరసగా ఒకే వడ్డీ వచ్చే విధంగా 3 భాగాలుగా తన మొత్తం పెట్టుబడి రూ. 2379 పెట్టాడు. దానిలో మొదటి భాగం?
1) రూ. 759 2) రూ. 792 3) రూ. 818 4) రూ. 828

350) కొంత డబ్బుపై $16\frac{2}{3}$% రేటుతో 3 సం॥లకు అయ్యే C.I. రూ. 1270 అయితే, అదే డబ్బుపై అదే కాలానికి అదే రేటుతో అయ్యే S.I. ఎంత?
1) రూ. 2160 2) రూ. 1080 3) రూ. 1008 4) రూ. 6210

351) కొంత డబ్బుపై $16\frac{2}{3}$% రేటుతో 3 సంవత్సరాలకు C.I. అయ్యే రూ. 1270 అయితే, అసలు ఎంత?
1) రూ. 2150 2) రూ. 2140 3) రూ. 2160 4) రూ. 2190

352) 4%p.a. చక్రవడ్డీ రేటుతో, 7 సం॥లలో A అయ్యే మొత్తము, 9 సం॥లకు అయ్యే మొత్తానికి సమానం అయ్యే విధంగా రూ. 1301 ను రెండు భాగాలు A, B లుగా విభజించగా B విలువ?
1) రూ. 676 2) రూ.625 3) రూ. 714 4) రూ. 587

354) 3 సం॥ల తరువాత రూ. 7620 ల అప్పు 16 2/3% C.I.రేటుతో పూర్తిగా తీరడానికి సంవత్సరానికి ఎంత డబ్బుinstalment గా కట్టాలి?
1) రూ. 4330 2) రూ. 3340 3) రూ. 3430 4) రూ. 4440

355) రూ. 20,480 పై 2 సం. 73 రోజులకు 6 1/4% p.a.తో అయ్యేC.I.?
1) రూ. 2929 2) రూ. 3000 3) రూ. 3131 4) రూ.3636

356) ఒకడు సంవత్సరాంతంలో తను ఆదా చేసిన రూ. 200 ప్రతీ సంవత్సరము 5% C.I. తో అప్పు ఇస్తాడు. 3 సం॥ల తరువాత ఆదా ఎంత అవుతుంది?
1) రూ. 565.25 2) రూ. 635 3) రూ. 662.02 4) రూ.666.50

357) ఒక వ్యాపారి రూ. 15,000 ఒక సంవత్సరం పాటు పెట్టుబడి పెట్టి, ప్రతి 6 నెలలకు వడ్డీ కలిపే విధంగా ఎంత వడ్డీ రేటుతో సంవత్సరం చివర అతను రూ.16537.50 చక్రవడ్డీ ప్రకారం పొందుతాడు?
1) 5% 2) 8% 3) 20% 4) 10%

358) ఒక బ్యాంకు ఖాతాదారునికి అర్థ సంవత్సరం ఆధారంగా C.I.ఇస్తామని ప్రకటించింది. ఒక ఖాతాదారుడు ప్రతి జనవరి 1వ తేదీన, జులై 1న రూ. 16,000 వంతున డిపాజిట్ చేస్తే సంవత్సరం చివర అతనికి వచ్చే వడ్డీ?
1) రూ. 120 2) రూ. 121 3) రూ. 122 4) ఏదీకాదు

359) రూ. 5000 పై 1 1/2 సం॥లకు 4% రేటుతో అర్థ సంవత్సరానికి, ప్రతి త్రైమాసిక C.I.లలో భేదమెంత?
1) రూ. 2.04 2) రూ. 3.06 3) రూ. 4.80 4) రూ. 16.10

360) కొంత అసలుపై 5%p.a. రేటుతో 2 సం॥లకు S.I. రూ. 50, అంతే అసలుపై, అదే రేటుతో అదే కాలానికి అయ్యేC.I.?
1) రూ. 51.25 2) రూ. 52 3) రూ. 54.25 4) రూ. 60

361) రూ. 1000 పై 4 సం॥లలో 10% p.a.రేటుతో S.I. కు C.I. కు భేదం?
1) రూ. 31 2) రూ. 32.10 3) రూ. 40.40 4) రూ.64.10

362) ప్రతి అర్థ సం॥నికి వడ్డీ కలిపే విధంగా రూ. 1200 పై 1 సంవత్సరంలో 10% p.a. రేటుతో అయ్యే S.I., C.I.ల భేదము ?
1) రూ. 2.50 2) రూ. 3 3) రూ. 3.75 4) రూ. 4

363) కొంత అసలుపై 2 సం॥లలో 10% p.a.రేటుతో అయిన C.I. రూ. 525 అదే అసలుపై రెట్టింపు కాలానికి సగం వడ్డీ రేటుతో అయినS.I.?
1) రూ. 400 2) రూ. 500 3) రూ. 600 4) రూ. 800

364) కొంత డబ్బుపై 3 సం॥లకు 8%p.a. రేటుతో అయిన S.I.రూ. 4000 పై 2 సం॥లలో 10%p.a. రేటుతో అయ్యే C.I.లో సగము S.I. తో పెట్టిన అసలు?
1) రూ. 1550 2) రూ. 1650 3) రూ. 1750 4) రూ.2000

365) కొంత అసలు 6 సం॥లకు S.I. తో వృద్ధి 60% అయింది. రూ. 12,000 పై 3 సం॥లకు అదే వడ్డీ రేటుతో అయ్యేC.I.?
1) రూ. 2160 2) రూ. 3120 3) రూ. 3972 4) రూ. 6240

366) కొంత అసలుపై 2 సం.లలో 20%p.a తో అర్థ సంవత్సర సమ్మేళనంతో అయ్యే వడ్డీ ప్రతి సంవత్సర సమ్మేళనంతో అయ్యే వడ్డీ కన్నా రూ. 482 అధికం అయితే అసలు?
1) రూ. 10,000 2) రూ. 20,000 3) రూ.40,000 4) రూ.50,000

367) 6% నామమాత్రపు (nomial) వడ్డీ రేటుకు అనురూపమైన, అర్థ సంవత్సర సమ్మేళనంతో అయ్యే సార్థక వడ్డీ రేటు సంవత్సరానికి?
1) 6.06% 2) 6.07% 3) 6.08% 4) 6.09%

368) ఒకడు కొంత డబ్బును కొంత వడ్డీ రేటుతో అప్పుగా ఇస్తే వచ్చే చక్రవడ్డీకి, అదే డబ్బు పై వచ్చే సరళ వడ్డీకి తేడా 3 సం.ల కాలానికి, 2 సం.ల కాలానికి 25 : 8 గా గుర్తించాడు సంవత్సరానికి వడ్డీ రేటు?
1) 10% 2) 11% 3) 12% 4) $12\frac{1}{2}$%

369) Mr. Dua వరుసగా 8% చక్రవడ్డీ ఇచ్చే రెండు స్కీములు A, Bలలో డబ్బు పెట్టుబడి పెట్టాడు. వాటిలో మొత్తం పెట్టుబడి 27,000. వాటిపై 2 సం.లకు వచ్చిన మొత్తం వడ్డీ రూ. 4818.30 అయితే స్కీం A లోని పెట్టుబడి?

1) రూ. 12,000 2) రూ. 13,500 3) రూ. 15,000 4) ఏదీకాదు

370) ఒక వడ్డీవ్యాపారి వరుసగా 8%p.a. చక్రవడ్డీ ఇచ్చే రెండు స్కీములు A, Bలలో డబ్బు పెట్టు బడి పెట్టాడు. వాటిలో మొత్తం పెట్టుబడి 27,000. వాటిపై 2 సం.లకు వచ్చిన మొత్తం వడ్డీ రూ. 4818.30 అయితే స్కీంB లోని పెట్టుబడి?

1) రూ. 12,000 2) రూ. 13,500 3) రూ. 15,000 4) ఏదీకాదు

371) చక్రవడ్డీకి పెట్టిన పెట్టుబడిపై 2 సం.లకు రూ. 4624, 3 సం.లకు రూ. 4913 వడ్డీగా వస్తే పెట్టుబడి?

1) రూ. 4096 2) రూ. 4260 3) రూ. 4335 4) రూ. 4360

372) 20% చక్రవడ్డీకి పెట్టిన డబ్బు రెట్టింపు కంటె ఎక్కువ కావడానికి పట్టే కనీస కాల పరిమితి పూర్తి సం.లలో?

1) 3 2) 4 3) 5 4) 6

373) 5% రేటు చక్రవడ్డీతో 2 సంవత్సరాలకు రూ. 1025 అయ్యే అప్పు, ఎంత వార్షిక Instalments లో తీర్చవచ్చు?

1) రూ. 550 2) రూ. 551.25 3) రూ. 560 4) రూ.560.75

374) ఒకడు 20% C.I.తో రూ. 12,500 అప్పు తీసుకొన్నాడు. ప్రతి సంవత్సరం చివర పాక్షిక చెల్లింపుగా (Partial payment) రూ. 2000 చెల్లించాడు. అటువంటి 3 చెల్లింపుల తరువాత అతనికి మిగిలిన అప్పు ఎంత?

1) రూ. 12,000 2) రూ. 12,864 3) రూ.15,600 4) రూ. 14320

375) 5% చక్రవడ్డీతో కొంత డబ్బు అప్పు చేసి, ఒక్కొక్కటి రూ. 882 చొ॥న 2 వార్షిక Instalments తో అప్పు తీర్చారు. తీసుకొన్న అసలు?

1) రూ. 1620 2) రూ. 1640 3) రూ. 1680 4) రూ. 1700

376) రూ. 53,000 లపై సంవత్సరానికి 4% వడ్డీరేటుతో సంవత్సరానికి ఒకసారి వడ్డీ తిరగబెట్టే విధంగా రెండు సంవత్సరాలలో అయ్యే చక్రవడ్డీ ఎంత?

1) రూ. 4324.8 2) రూ. 4432.8 3) రూ.4342.8 4) రూ.4234.8

## Previous Questions

377) రూ. 2000 లపై 18 నెలలలో 6% వడ్డీ రేటుతో వచ్చే బారువడ్డీ ఎంత?

1) రూ. 120 2) రూ. 180 3) రూ. 216 4) రూ. 240

378) ఒక వ్యక్తి రూ. 400 రెండు సంవత్సరాల కాలనికి, రూ. 550 నాలుగు సంవత్సరాలు, రూ. 1200 ఆరు సంవత్సరాలు ఒక బ్యాంక్‌లో డిపాజిట్ చేసి మొత్తం మీద రూ. 1020 బారువడ్డీ పొందాడు. అయితే వడ్డీరేటు కనుక్కోండి?

1) 8% 2) 10% 3) 15% 4) 20%

379) కొంత సొమ్ము బారువడ్డీ ప్రకారం 5 సంవత్సరాలలో రూ. 5200, 7 సంవత్సరాలలో రూ. 5680 అయినది. అయితే సంవత్సరానికి వడ్డీరేటు కనుక్కోండి?

1) 3% 2) 4% 3) 5% 4) 6%

380) ఎంత సొమ్ముపై $3\frac{3}{4}$ % బారువడ్డీతో $2\frac{1}{3}$ సంవత్సరాలలో రూ. 210 బారువడ్డీ వస్తుంది?

1) రూ. 1580 2) రూ. 2400 3) రూ. 2800 4) ఏదీకాదు

381) 6 సంవత్సరాలలో కొంత సొమ్ముపై వచ్చిన బారువడ్డీ అసలులో 30% బారువడ్డీ ఎన్ని సంవత్సరాలలో అసలుకు సమానము అవుతుంది?

1) 10 2) 20 3) 22 4) 30

## S.I - 2012

382) రూ. 1,500 లు మూడు సంవత్సరాల్లో 20% సాలీనా చక్రవడ్డీతో పెట్టుబడిపెడితే, (ప్రతి సంవత్సరం వడ్డీ తిరగరాస్తే మూడు సంవత్సరాల తరువాత ఎంత మొత్తం అవుతుంది?

1) రూ. 2592 2) రూ. 2400 3) రూ. 2678 4) రూ. 2540

383) 12% సాలీనా బారువడ్డీ రేటుతో రూ. 5,000 ఎన్ని సంవత్సరాల్లో రూ. 9,000 అవుతుంది?

1) $5\frac{3}{4}$ 2) $6\frac{1}{3}$ 3) $6\frac{2}{3}$ 4) $6\frac{1}{2}$

384) కొంత మొత్తంపై 15% సాలీనా వడ్డీరేటుతో మూడు సంవత్సరాలకు చక్రవడ్డీ, బారు వడ్డీల తేడా రూ. 567 అయితే, రెండు సంవత్సరాలకు ఎంత తేడా ఉంటుంది?

1) రూ. 240 2) రూ. 180 3) రూ. 300 4) రూ. 360

385) 5,000 రూపాయలు 5 సంవత్సరాల్లో కొంత వడ్డీ రేటుతో రెట్టింపు అయ్యాయి. ఆ మొత్తాన్ని బారువడ్డీకి డిపాజిట్ చేసి ఉంటే వడ్డీ రేటు ఎంత?

1) 20% 2) 10% 3) 15% 4) 18%

386) కొంత మొత్తాన్ని 8% సాలీనా వడ్డీరేటుతో కొన్ని సంవత్సరాలకు బారువడ్డీతో పెట్టు బడిపెడితే అది రూ. 930 అయింది. అదే మొత్తాన్ని, అన్ని సంవత్సరాలకే 4% సాలీనా వడ్డీరేటుతో బారువడ్డీతో పెట్టుబడి పెడితే రూ. 840 అయితే, పెట్టుబడి పెట్టిన మొత్తం ఎంత?

1) రూ. 900 2) రూ. 800 3) రూ. 850 4) రూ. 750

387) ఒక తండ్రి కొంత మొత్తాన్ని 12% సరళవడ్డీతో తన 15 సంవత్సరాల కూతురి పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాడు. అతని కూతురుకు 22 సంవత్సరాల వయస్సులో రూ. 4,30,000 మొత్తం వచ్చినట్లయితే, ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన మొత్తం ఎంత? (రూపాయల్లో)

1) 2,25,000 2) 2,00,000 3) 3,00,000 4) 2,33,695,65

388) ఒక వ్యక్తి రూ. 2,550ని 4% సాలీనా వడ్డీ రేటుతో చక్రవడ్డీకి తీసుకొని రెండు సంవత్సరాల్లో రెండు సమాన సాలీన వాయిదాల్లో చెల్లించెను. ఒక్కోసాలీన వాయిదా కు ఎంత మొత్తం చెల్లించెను?

1) రూ. 1377 2) రూ. 1275 3) రూ. 1283 4) రూ. 1352

## S.I - 2011

389) కొంత సొమ్ము మీద సం॥కి 4 శాతం సరళ వడ్డీతో 3 1/2 సం॥లో మొత్తం వడ్డీ రూ. 2,800/- అయినచో, మొదట పెట్టిన సొమ్ము ఎంత?

1) రూ. 24000 2) రూ. 20000 3) రూ. 18000
4) రూ. 16000 5) రూ. 22,000

390) 11 శాతం సరళ వడ్డీతో 6 సం॥లలో కొంత పెట్టుబడి పెట్టగా వడ్డీ, అసలు కంటే రూ. 2,720 వచ్చినచో అసలు పెట్టుబడి ఎంత?

1) రూ. 5,280 2) రూ. 8,000 3) రూ. 9,600
4) రూ. 4121.21 5) రూ. 7,500

391) రూ. 10,000 పెట్టుబడి మీద 15 శాతం సరళ వడ్డీతో రూ. 7,500 వడ్డీ రావడానికి ఎంత సమయం పడుతుంది?

1) 5 సం॥లు 2) 4 సం॥లు 3) 6 సం॥లు
4) 3 సం॥లు 5) ఏదీకాదు

392) 20 శాతం చక్రవడ్డీతో కొంత పెట్టుబడి 3 సం॥లలో రూ. 8,640/- అయినచో మొదటి పెట్టుబడి ఎంత?

1) రూ. 7500 2) రూ. 5000 3) రూ. 6000 4) రూ. 4500

393) సం॥నికి 12 శాతం సరళవడ్డీతో రెండు సం॥లలో ఎంత పెట్టుబడి రూ. 7,500/- అగును?

1) రూ. 8900 2) రూ. 9000 3) రూ. 9300 4) ఏదీకాదు

## S.I - 2008

394) సాధారణ వడ్డీతో పెట్టుబడి పెట్టిన, ఒక మొత్తము 12 సం॥లలో రెండింతలు అగును. ఆ పెట్టుబడి ఎంత వడ్డీ రేటు అనుమతించబడినది?

1) 9.5 2) 8.25 3) 8.5 4) 8.33

## S.I - 2007

395) సాధారణ వడ్డీతో పెట్టుబడి చేసిన, ఒక మొత్తం 8 సం॥లలో రెండింతలు అగును. ఎన్ని సం॥లలో అది మూడింతలు అగును?

1) 4 2) 12 3) 16 4) 20

## S.I. - 2006

396) సంవత్సరమునకు 6% చొప్పున రూ. 10,000 లకు 9 నెలల్లో ఎంత వడ్డీ వచ్చును?
1) రూ. 450 2) రూ. 475 3) రూ. 500 4) రూ. 600

## Forest Beat Officer - 2014

397) కొంత సొమ్ము 4 సంవత్సరాలలో రెట్టింపు అయినచో అంతే సొమ్ము, అంతే వడ్డీ రేటుతో బారువడ్డీ ప్రకారము ఎన్ని సంవత్సరాలలో మూడు రెట్లు అగును?
1) 3 2) 5 3) 8 4) 10

398) ఒక సొమ్ము మొత్తము, సంవత్సరానికి ఏ బారువడ్డీ రేటుకు 8 సంవత్సరాలలో రెట్టింపగును?
1) 12% 2) 10% 3) 12.5% 4) 10.5%

399) ఒక మొత్తము యొక్క సాధారణ వడ్డీ అసలులో 9/4 వ వంతు, వడ్డీ రేటు మరియు కాల వ్యవధి అంకెల పరంగా సమానమైనచో కాల వ్యవధి ఎన్ని సంవత్సరాలు?
1) 18 సం॥లు 2) 15 సం॥లు 3) 9 సం॥లు 4) 12 సం॥లు

400) రూ. 8,000 ని సంవత్సరానికి 5% చొప్పున 3 సంవత్సరాలు కాలానికి బారు వడ్డీ మరియు చక్రవడ్డీల భేదమెంత?
1) రూ. 55 2) రూ. 60 3) రూ. 61 4) రూ. 600

## Previous P.C. Questions

401) రెండు సం॥లకు రూ. 720, 5 సం॥లకు తరువాత రూ. 1020 మొత్తముగా వచ్చు నట్లు ఒక ద్రవ్యము సాధారణ వడ్డీకి ఇచ్చుట జరిగినది ఆ ఇచ్చిన ద్రవ్యము?
1) రూ. 710 2) రూ. 500 3) రూ. 700 4) రూ. 600

402) రూ. 600 లకు సింపుల్ ఇంట్రస్ట్ 10% తో సం॥నికి రూ. 300 లు అది ఎన్ని సం॥లకు అవుతుంది?
1) 2 సం॥లు 2) 3 సం॥లు 3) 5 సం॥లు 4) 6 సం॥లు

403) 8.5% సం॥ వడ్డీరేటుతో రూ. 4000 ను ఒక పొదుపు ఖాతాలో ఉంచినప్పుడు ఒక సం॥లో ఎంత వడ్డీని సంపాదించగలవు?
1) రూ. 300 2) రూ. 485 3) రూ. 340 4) రూ. 430

404) బాలు రూ. 50000 సం॥కి 8% సాధారణ వడ్డీకి అప్పు తీసుకున్నాడు. 4 సం॥ల తర్వాత అప్పు తీర్చుటకు గాను ఆయన ఎంత డబ్బు చెల్లించాడు?
1) 56,000 2) 60,000 3) 64,000 4) 66,000

405) 'ఎ' అనే వాని వద్ద 'బి' అనే వాడు రూ. 250 అప్పు తీసుకున్నాడు. 2 సం॥ల తర్వాత రూ. 3 ల చొప్పున 'బి' ఎ' కి ఎంత చెల్లించాలి?
1) రూ. 312 2) రూ. 218.25 3) రూ.218.8 4) రూ. 250

406) రూ. 3000 కు 9% వడ్డీరేటు ప్రకారం 30 నెలల్లో బారువడ్డీ ఎంత?
1) రూ. 625 2) రూ. 650 3) రూ. 675 4) రూ. 700

407) ఎంత వడ్డీ రేటుతో కొంత మొత్తము 12 సం॥లలో బారు వడ్డీతో రెట్టింపు అవుతుంది? (వడ్డీరేటు/సం॥నికి)
1) 7 1/3%P.A. 2) 8 1/3%P.A.
3) 6 2/3%P.A. 4) 7 1/3%P.A.

408) రూ. 20,000కు 15% వడ్డీరేటుతో 2 సం॥లలో అయ్యే చక్రవడ్డీ?
1) రూ. 6150 2) రూ. 6250 3) రూ. 6350 4) రూ.6450

## CRPF (04-10-2015)

409) రూ. 800 మొత్తం ఒక నిర్ణీత సరళ వడ్డీతో 3 సంవత్సరాల్లో రూ. 956 అయ్యింది. ఒకవేళ వడ్డీ రేటును 4% మేరకు పెంచితే, ఇదే సొమ్ము 3 సంవత్సరాల్లో ఎంత మొత్తం అవుతుంది?
1) రూ. 1,024 2) రూ. 1,052 3) రూ. 1,042 4) రూ. 1,025

410) ఏడాదికి 15% సరళ వడ్డీతో నిర్ణీత మొత్తం రూ. 1,725కి మరియు అదే సమయంలో ఏడాదికి 20% సరళ వడ్డీతో రూ. 1,800కి సమానం. మొత్తం ఎంతో కనుక్కోండి?
1) రూ. 1,500 2) రూ.1,700 3) రూ. 1,650 4) రూ. 1,200

## TS-S.I- Prelims (17-04-2016)

411) కొంత సొమ్ముపై సాలుకు 10% చొప్పున రెండు సంవత్సరాలకు చక్రవడ్డీ మరియు సాధారణ వడ్డీల మధ్య భేదం రూ. 631. ఆ మొత్తం సొమ్ము?
1) రూ.63,000 2) రూ.63,100 3) రూ.63,500 4) రూ.63,600

412) అసలు రూ. 80,000/- లపై సాలుకి 10% చక్రవడ్డీ రేటుతో రూ. 16,800 వడ్డీ వచ్చే టట్లు ఒక బ్యాంకులో ఉంచితే ఆ అసలును బ్యాంకులో ఉంచిన కాలపరిమితి?
1) $1\frac{1}{2}$ సం॥లు 2) 2 సం॥లు 3) $2\frac{1}{2}$ సం॥లు 4) 3 సం॥లు

413) ఒక వ్యక్తి రూ. 50,000 ను 8% సాధారణ వడ్డీకి 2 సంవత్సరాలకి రుణంగా ఇచ్చాడు. మరియు మరో రూ. 50,000 లను అదే రేటున సాలుసరి చక్రవడ్డీతో 2 సంవత్సరాలకి ఇచ్చాడు. రెండేళ్ళ తరువాత అతనికి తిరిగి వచ్చే మొత్తాలలో భేదం?
1) 300 2) 320 3) 360 4) 380

414) క్రింది వానిని జతపరచండి
కొంత సొమ్మును సాధారణ వడ్డీకి అప్పివ్వడమైనది. ఆమొత్తం రెట్టింపు అవడానికి

| వడ్డీ శాతం | సంవత్సరములు సంఖ్య |
|---|---|
| (i) $16\frac{2}{3}$% | (a) $12\frac{1}{2}$ |
| (ii) 20% | (b) 6 |
| (iii) 8% | (c) 5 |

(i) (ii) (iii)
1) (a) (b) (c)
2) (c) (b) (a)
3) (a) (c) (b)
4) (b) (c) (a)

415) ఒక బ్యాంకు 10% సరళ వడ్డీతో రుణాలు ఇస్తుంది. కుమార్ 8% వడ్డీకి రుణం కోరాడు. విచారణ తర్వాత, బ్యాంకుకు ఈ రుణంపై వచ్చే వడ్డీ రూ. 40,00,000 పై 10% వడ్డీతో వచ్చే మొత్తంకు 2రెట్లుగా తేలడంతో కుమార్‌కు, రుణాన్ని మంజూరు చేసింది. కుమార్ తీసుకున్న రుణమెంత? అడిగిన వడ్డీ రేటుతో (లక్షల రూపాయలలో
1) 100 2) 90 3) 200 4) 180

416) సాలుకు $16\frac{2}{3}$ % చొప్పున 3 సంవత్సరాలకు కొంత సొమ్ముపై చక్రవడ్డీ రూ. 12,700 అయినది అదే సొమ్ముపై, అంతే వడ్డీ రేటుతో, అంతే సమయానికి సాధారణ వడ్డీ?
1) రూ. 9,600 2) రూ. 10,800 3) రూ.12,000 4) రూ.10,200

417) ఒక మొత్తం P పై 8% వడ్డీ రేటుతో ఒక సంవత్సరానికి వచ్చిన చక్రవడ్డీ రూ. 600. అదే మొత్తం P పై అదే రేటుతో 2 సంవత్సరాలలో వచ్చే చక్రవడ్డీ?
1) రూ. 1,248 2) రూ. 1,428 3) రూ.1,644 4) రూ. 1,648

## TS-P.C-Prelims (24-04-2016)

418) రూ. 12,000 లను సంవత్సరానికి 12% సాధారణ (సరళ) వడ్డీకి ఇచ్చిన T సంవత్సరా లలో అది రూ. 16,320 అయితే విలువ (సంవత్సరాలలో)?
1) 2 2) $2\frac{1}{2}$ 3) 3 4) 4

419) సంవత్సరానికి 8% వడ్డీతో 2 సంవత్సరాలలో సొమ్ము రూ. A కి చక్రవడ్డీ, సాధారణ (సరళ) వడ్డీల మధ్య వ్యత్యాసం రూ. 800 అయినప్పుడు, సొమ్ము A (రూపాయలలో)?
1) 60,000 2) 80,000 3) 1,00,000 4) 1,25,000